
16వ పేజీలో...

## పర్యాటక కేంద్రంగా జంపన్న వాగు

పూజారులుసూచనవల మేరకె గద్దెల పనులు

150 కోట్లతో జాతర అభివృద్ధీ

దేవతలనుదర్శించుకున్న మంత్రి




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 28, జూలై 2025 16 పేజీలు




2 లో..



## బయటికి ఇద్దరు వేరు..

## స్వరాలు మాత్రం.. ఒక్కటే

**టార్గెట్ రేవంత్ ప్రభుత్వం**

**అన్న, చెల్లెల పర్యటనలపై విరుచుకుపడ్డ నేతలు**

హన్మకొండ బ్యూరో.ప్రభాతవార్త : అన్న చెల్లెల వరంగల్ పర్యటన రాజకీయ ప్రకంపనలు సృష్టించాయి. ఇద్దరూ బయటికి వేరువేరుగా ఉన్న స్వరం మాత్రం ఒకటి అనిపించింది. భూపాలపల్లి, పరకాలలో కేటీఆర్ పర్యటన టిఆర్ఎస్ పార్టీ తరఫున జరగగా, హనుమకొండ జిల్లా కేంద్రం లో కవిత పర్యటన జాగృతి పేరున నిర్వహించారు. ఇద్దరు వేరువేరుగా వేరే ప్రాంతాలలో నిర్వహించిన స్వరం మాత్రం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైనే మాట్లాడారు. అక్కడ రేవంత్ పర్యటనపై రేవూరి ప్రకాష్ రెడ్డి విరుచుకు పడగా, ఇక్కడ కల్వకుంట్ల కవిత పై బిజెపి నేత గంట రవి ఏకంగా రాణీ రుద్రమదేవి విగ్రహం లిక్కర్ రాని తాగడం మలినమైందని పాలాభిషేకం చేసి ఆమె తీరుపై విరుచుకుపడ్డాడు.

**కేటీఆర్ పై..... రేవూరి ప్రకాష్ రెడ్డి...**

సిద్ధాంత పరంగా మాట్లాడాలి కానీ తప్పుడు ఆరోపణలతో ప్రజలను మభ్యపుచ్చాలని ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదు..?..ఆంధ్ర నాయకత్వం కంటే ఎక్కువగా కెసిఆర్ కుటుంబం దోచుకుతిన్నారు,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారుఫామ్ హౌస్ లో జరిగిన పాపాలు కడుక్కోవడానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నారు.మొరం దోపిడీ చేసిన పెద్ద దొంగ మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మరెడ్డి....ఇచ్చిన ఏ వాగ్దానాన్ని నెరవేర్చని



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మాట్లాడుతున్న కేటీఆర్ ←

16వ పేజీలో...

## తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది

కాంగ్రెస్ కు కారు కాల్చి వాత పెట్టే సమయం వచ్చింది..

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి...

భూపాలపల్లి నియోజవర్గ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



## ఇరిగేషన్‌లో వసూళ్లు పర్వం

రిటైర్మెంట్ దావత్ కు ఇంజనీర్ల బలి

కాంట్రాక్టర్ ల దగ్గర లక్షల్లో వసూళ్లు

కాంట్రాక్టు పనుల్లో రీ ఎస్టిమేషన్ లు ఎన్నో

టెక్స్ టైల్ పార్క్ పనుల్లో గోల్ మాల్

మిడ్ మానేరు పనుల్లో అవకతవకలపై కొనసాగుతున్న విజిలెన్స్ ఎంక్వయిరీ

రిటైర్ మెంట్ వేల ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్ లలో చేతివాటాలు

2వ పేజీలో...

## బయటికి ఇద్దరు వేరు..,
## స్వరాలు మాత్రం ఒక్కటే

### (మొదటి పేజీ తరువాయి..)

బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడే నైతిక హక్కు లేదు,దిగజారుడు రాజకీయాలతో దుర్మార్గంగా మాట్లాడుతున్నారు..నీ చెల్లెను లిక్కర్ కేసు నుండి విడిపించుకోవడానికి బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలనం చేస్తానని సీఎం రమేష్ ఇంటికి వెళ్లి చెప్పింది వాస్తవంకాదా, బిజెపి నాయకులు చేస్తున్న సవాలను స్వీకరించి నిరూపించుకో..?

ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా మీడియా మిత్రుల సమావేశంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ... కేటీఆర్ సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంట్రాక్టు పనుల కోసం దోపిడి వాస్తవం కాదా,సీఎంఆర్ఎఫ్ నిధులను దోచుకున్నది వాస్తవం కాదా, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని కైటెక్స్ వారిని బ్లాక్ మెల్ చేసి 15 కోట్లు బి ఆర్ ఎస్ పార్టీ కోట్టి వేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు ..

కాళ్లకు చెప్పులు లేని అయ్యకు ఇన్ని వేల కోట్లు ఎక్కడ నుండి వచ్చాయి, అభివృద్ధి ముసుగులో రాష్ట్రాన్ని దోచుకుతున్నారు..మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రోడ్డు తన కాంట్రాక్టు పనుల కోసం వెడల్పు పేరుతో ఇండ్లు కూల్చి రోడ్లు వేసి కోట్లు దోచుకున్నారు.గృహలక్షి ్మ పథకం పేరుతో పేదలకు నిలువ నీడ లేకుండా చేసి, వారిని మోసం చేసింది వాస్తవం కాదా..?..ఫామ్ హౌస్ లో జరిగిన పాపాలు కడుక్కోవడానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టి ఇబ్బంది గురి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి బిల్లులు ఇప్పిస్తున్నాం అన్నారు..అభయ హస్తం క్రింద మీరు దోచుకున్నది,మేము తిరిగి ఇచ్చాము, ఇప్పటి వరకు పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 6 కోట్ల పావుల వడ్డీ రుణాలు మహిళలకు ఇచ్చాము.ప్రతి నెలకు దాదాపు 6500 కోట్ల అప్పు కట్టుకుంటూ ఆరు గ్యారెంటీ హామీలను అంచెలంచెలుగా నెరవేరుస్తున్నాం..10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా 5.98వేల పైచిలుకు రేషన్ కార్డులను ఇచ్చామని, నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అన్నారు..మూడు నెలల ముందు ఇండ్లు ఇచ్చి మోసం చేసింది మీరు కాదా, ప్రగతి భవన్ సాక్షి గా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానన్నది వాస్తవం కాదా..మొరం దోపిడీ చేసిన పెద్ద దొంగ మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లకు మోరాన్ని అందజేస్తున్నాం..పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్షి ్మ, ముఖ్యమంత్రి సహాయనిధి, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, తదితర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నాం. అవినీతి రహిత పాలన మేము చేస్తున్నాం..గోదాం నుండి రాత్రి 11.30 గంటలకు యూరియాని దొంగిలించిన వారిని పోలీసులు కేసులు పెడితే తప్పా,బీసీల గురించి మాట్లాడే నైతికత మీకు లేదు, నీ పాలనలో బీసీ మంత్రిగా కెప్టెన్ లక్షీ ్మకాంతారావు కాదా..?, ఎన్నికల ముందు రైతు భరోసా ఎగగొడితే మేము ఇచ్చాం, రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదు..ప్రగతి భవన్ సాక్షి గా రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానన్నారు,బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు సబ్సిడీ రద్దు చేసారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీలు ఇస్తున్నాం..జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత పై..బీ జె పి వరంగల్ అధ్యక్షులు గంట రవి...

### లిక్కర్ స్కాం రాణి వీరనారిని తాకడం సిగ్గుచేటు..
### రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల వేస్తే కవిత పాపాలు పోతాయా
### విగ్రహం వద్దకు కవిత వచ్చి ముక్కు నేలకు రాయాలి
### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

రుద్రమ దేవి విగ్రహానికి క్షీ రాభిషేకం

లిక్కర్ స్కామ్ లో కూరుకుపోయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ వీరనారి రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల చేయడం తెలంగాణ సమాజానికే అవమానమని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ధ్వజమెత్తారు. ఆదివారం పోచమ్మ మైదాన్ లోని రాణి రుద్రమదేవి విగ్రహానికి రవికుమార్ క్షీ రాభిషేకం చేశారు. వరంగల్ జిల్లా మహిళా మోర్చా, యువజన మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల కోసం పసిపాపను నడుముకు కట్టుకొని యుద్ధరంగంలో కదం తొక్కిన రుద్రమదేవికి లిక్కర్ వ్యాపారం చేస్తూ కోట్లు గడించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూలమాల వేయడం పెద్ద అపచారమని ఆరోపించారు. ఆమె విగ్రహం వద్దకు వచ్చినంత మాత్రాన కవిత చేసిన పాపాలు పోతాయి అనుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ లో జైలుకు సైతం వెళ్లిన కవిత రాణి రుద్రమదేవి విగ్రహం వద్దకు వచ్చి ముక్కు నేలకు రాసి క్షమించమని కోరాలని డిమాండ్ చేశారు. ఆమె విగ్రహాన్ని తాకడం వీరనారిని అవమానించినట్టేనని గంట రవికుమార్ ధ్వజమెత్తారు. అందుకే మహిళ, యువ మోర్చా ఆధ్వర్యంలో రుద్రమదేవి విగ్రహానికి క్షీ రాభిషేకం చేసినట్టు స్పష్టం చేశారు. అవినీతి అక్రమాల్లో కూరుకు పోయిన కల్వకుంట్ల కుటుంబం మహనీయులు, అమరవీరుల విగ్రహాలను తాకే అర్హత లేదని రవికుమార్ ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల్లో లబ్ధి పొందేందుకే కవిత ఈ డ్రామాలు చేస్తోందని విమర్శించారు. వారు ఎన్ని కుయుక్తులు చేసిన ప్రజలు కవితను ఆమే కుటుంబాన్ని నమ్మే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నిక కోసమే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం కొత్త గ్రామాలకు తెర లేపిందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్యే కేటీఆర్ పైకి కొట్టుకుంటూ తిట్టుకుంటూ కనిపించినా లోపల వారంతా ఒకటేనని విమర్శించారు. ఫోన్ టాపింగ్ కెసిఆర్, కేటీఆర్ లు జైలుకు వెళ్లడం ఖాయమని అలాగే లిక్కర్ స్కాంలో కవిత కూడా జైలుకు వెళుతుందని చెప్పారు. వారి అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే ప్రజల మధ్యలో ఉంటున్నట్టు నాటకాలు ఆడుతున్నట్టు విమర్శించారు.

## ఇరిగేషన్‌లో వసూళ్లు పర్వం

**హన్మకొండ బ్యూరో.ప్రభాత వార్త**

ఆయనోక ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సీనియర్ అధికారి.అయన తల్చుకుంటే ఇక్కడ అధికారి అక్కడికి, అక్కడి అధికారి ఇక్కడ కు ట్రాన్ఫర్ అవ్వచ్చు.ఎస్టిమేషన్ రీ వాల్యేషన్ చేసి ధర పెంచచ్చు. కమిషన్ ఎవరు ఎక్కువ ఇస్తే వారికి పనులను బద లాయించి పనులు అట్ట పెట్టవచ్చు..ఆయనే మన వరంగల్ జిల్లా చీఫ్ ఇంజనీర్, కరీంనగర్ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.అయన రిటైర్మెంట్ ఈ నెల 31 న ఉంది దీంతో అందినత దోచుకోవడానికి ఎగబడ్డాడు.తోటి ఉద్యోగస్థులు, కాంట్రాక్టర్ ల వద్ద దోచుకుంటున్నాడు. ఉద్యోగ చివరి రోజులు కావడం ఇక నాల్గు రోజులైతే అడిగేవారు లేరని కోట్లల్లో వసూలుకు శ్రీకారం చుట్టాడు.వివరాలు అడిగితే స్పందించలేదు.

## జీ.పీ.ఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా
## కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం కోసం సిరిసిల్ల పట్టణం లోని గీతానగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 39 మంది అభ్యర్థులకు గాను 35 మంది హాజరయ్యారని, నలుగురు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు 156 మంది అభ్యర్థులకు గాను 141 మంది హాజరయ్యారని 15 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. కాగా, లైసెన్స్డ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ లో జరిగే ప్లాటింగ్ పరీక్షకు 156 మంది అభ్యర్థులకు గాను 139 మంది హాజరయ్యారని 17 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. కలెక్టర్ వెంట సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదివితే విజయం వరిస్తుంది

### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త**

లక్ష ్యంతో చదివితే విజయం వరిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లిలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో జిల్లా పద్మశాలి సేవా సంఘం అడ్హాక్ కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 550 మార్కులు పొందిన 35 మంది విద్యార్థులను కమిటీ సభ్యులతో కలిసి సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు ఐక్యంగా ఉండి తమ కుల బాంధవుల విద్యార్థులను ప్రోత్సహించాలని, లక్ష ్యంలో అండగా నిలిచి వారిని ఘనంగా సన్మానిస్తూ నగదు పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. జిల్లాలో ఉన్న పద్మశాలీయులందరూ ఐక్యంగా ఉండేవిధంగా తోడ్పడుతానని, రానున్న రోజుల్లో రెండు సంఘాలను ఏకం చేసి ఏకతాటిపైకి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేలా సహకరించాలని జిల్లా కమిటీ కోరగా కుల బలంతో పాటు ప్రజాసేవ చేసే తత్వం ఉండాలని, ఇతర కులాలను కలుపుకు పోతూ ఐక్యంగా ఉంటే విజయం తథ్యమవుతుందని, ప్రతి ఒక్క వ్యక్తి సేవ చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘానికి స్థలం కేటాయించాలని కమిటీ సభ్యులు కోరగా త్వరలో జిల్లా సంఘంకు స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డిఓ బొద్దుల గంగయ్య, కమిటీ కన్వీనర్ వలస నీలయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వాసాల రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, గుండేటి రాజేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి బూర్ల లక్షీ ్మనారాయణ, తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కోమటిపల్లి సదానందం, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చందు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్, మండల అధ్యక్షులు, సబ్బని రాయమల్లు తదితరులున్నారు.

# అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**I.71 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**-ఎమ్మెల్యే విజయ రమణారావు**

**ఓదెల-ప్రభాతవార్త:**



ఓదెల మండలం గుంపుల, గూడెం అలాగే ఇందుర్తి గ్రామాల్లో 1.71 కోట్ల రూపాయల నిధులతో ఆదివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు అలాగే ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పార్టీలు అలాగే రాజకీయాలకతీతంగా పేద!!ల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని అన్నారు. రైతన్నలకు 21 వేలకోట్ల రుణమాఫీ, పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించినారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేంసాగర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ ఈర్ల స్వరూప సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచులు ఆకుల మహేందర్ పడాల రాజు మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య ఏఎంసి మంచి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ చొప్పరి రాజయ్య మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు ఇవ్వడంతో పేదల కల నెరవేరింది

నెల్లికుదురు, జూలై 27, ప్రభాతవార్త

గ్రామంలోని అర్హులైన ప్రతి పేదవానికి రేషన్ కార్డును అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న ఏదో వాళ్ళ కల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తీర్చడంతో ఆనందంగా ఉన్నారని మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె యాకయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎర్రబెల్లి గూడెంలో నూతనంగా మంజూరైన ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు బొమ్మెర అశోక్ గౌడ్, బందారు మల్లయ్య లతో కలిసి రేషన్ కార్డులనులబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల



ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంలో భాగంగా పేదలకు రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని కార్డు అందని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటే ప్రజలంతా ఉండాలని కోరారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గుండెబోయిన అశోక్ యాదవ్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పనికేర ఉపేందర్ యాదవ్, కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండెబోయిన మధు యాదవ్, ఎండి రషీద్, యువజన నాయకులు బూరుగు యాకయ్య గౌడ్, గొల్లపల్లి యాకయ్య గౌడ్, కసర బోయిన మురళి యాదవ్ పనికర నర్సమ్మ,, అనూష, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేసేంతవరకు ఉద్యమాలు చేస్తాం

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ**

**పింగిలి శ్రీపాల్ రెడ్డి**

తొర్రూరు జూలై 27 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు, ఉద్యోగులకు శరాఘాతంగా మారిన సిపిఎస్ ను రద్దు చేసేంతవరకు ఉద్యమాల నిర్వహిస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి స్పష్టం చేశారు. డివిజన్ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో ఆదివారం వేములపల్లి పాఠశాల హెచ్ఎం సంకెపల్లి ప్రభాకర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పిఆర్ టీ యూ ఉపాధ్యక్షులు, యుపిఎస్ వేములపల్లి పాఠశాల ఇంచార్జి హెచ్ఎం వెంకన్న అధ్యక్షత వహించగా పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు మిరియాల సతీష్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథి ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడారు. పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు, సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. ప్రభాకర్ అంకితభావం గల ఉపాధ్యాయుడు అని, విధి



నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగి మంచి పేరు సాధించాడని కొనియాడారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించాడని గుర్తు చేశారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే విద్యాశాఖలో ఉపాధ్యాయుల కృషి ముఖ్యమని, అలాంటి విద్యాశాఖలో విద్యార్థులకు సేవలు అందించి శాఖకు పేరు తీసుకురావడంలో ప్రభాకర్ కృషి ఎనలేనిదని కొనియాడారు. పిఆర్టియూ సంఘం ద్వారా అనేక సౌకర్యాలు కల్పించిన ఘనత దక్కిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఏ ప్రభుత్వాలు ఉన్నా అన్ని ప్రభుత్వాలను ఒప్పించి మెప్పించి సమస్యలు పరిష్కరిస్తున్న ఘనత సంఘానికి దక్కిందన్నారు. ఉపాధ్యాయులకు ఏమి కావాలో ముందుగానే ఊహించి జీవోలు తేవడం పి పీఆర్ టి యూకే సాధ్యమైందన్నారు. పదోన్నతుల ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. సిపిఎస్ ను రద్దు చేయకుంటే పదివేల మంది ఉపాధ్యాయులతో హైదరాబాదులో సెప్టెంబర్ 1న మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న సంకేపల్లి ప్రభాకర్ రెడ్డిని దంతాలపల్లి మండల శాఖ తో పాటుగా తొర్రూరు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద వంగర నెల్లికుదురు నర్సింహుళ పేట మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని ప్రభాకర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు, మండల కార్యవర్గ సభ్యులు దంతాలపల్లి తొర్రూరు పెద్దవంగర మండలాల ఎంఈఓ లు శ్రీదేవి, బుచ్చయ్య, శ్రీనివాస్, వేణుమాధవ్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

తొర్రూరు జూలై 27 ప్రభాత వార్త

మానవ మనుగ డకు పర్యావరణాన్ని పరిరక్షి ంచాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని సంక్షేమ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ విజయరత్నమాల తెలిపారు . పర్యావరణ పరిరక్షణలో భాగంగా నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏక్ పేడ్ మాకే నామ్ పేరిట హరితహారం కార్యక్రమం నిర్వహించారు. నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు వీరన్న నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....ప్రతిఒక్కరూ పర్యావరణంపై అవగాహన పెంచేందుకు కృషి చేయాలన్నారు. మొక్కలను నాటి వాటిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యావరణానికి ఇబ్బంది కలుగకుండా తమవంతుగా నీరు, విద్యుత్ పొదుపు చేయాలని, జ్యూట్ సంచులు వాడాలని సూచించారు. పర్యావరణాన్ని రక్షి ంచే విధంగా కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత మాత్రమే కాకుండా ధర్మం గా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ అబ్దుల్ కలాంకు ఘననివాళి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :

భారతరత్న, మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాంకు మణుగూరు మండల కాంగ్రెస్ ఘననివాళి అర్పించింది. ఆదివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ప్రజాభవన్‌లో మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమూల్యమైన బోధన, వారి ఆశయాలు నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తినిచ్చేవిధంగా ఉండేవని, కలలు కనడంవల్ల మాత్రమే ఫలితం రాదని వాటిని సాకారం చేసుకునేందుకు కృషిచేయాలని ఆయన ఇచ్చిన పిలుపును యువత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, నాయకులు శివసైదులు, రామిరెడ్డి, గాండ్ల సురేష్, కొర్లకుంట అప్పారావు, బొజ్జ త్రిమూర్తులు, కురం రవి, ఎస్కే అబ్దుల్లా, ఆదిలక్ష్మి, పల్లం నాగేశ్వరరావు, పొడుతూరి రవి, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# వాకిటి శ్రీహరికి ఘనస్వాగతం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :

మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి హోదాలో తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# జూడో పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక

నర్సింహులపేట,జులై 27... ప్రభాత వార్త...




నర్సింహులపేట గ్రామానికి చెందిన బాల్నే శ్రీనివాస్ కూతురు యశ్వంతిక కరీంనగర్ జిల్లాలోని రీజినల్ క్రీడా పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తుంది. కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన జూడో 40కేజీల పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తండ్రి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ యశ్వంత్రికను అభినందిస్తున్నారు.

# రైతులకు న్యాయం జరిగేలా చూడాలి..

**-నూతన కమిటీని ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**మంత్రి శ్రీధర్‌బాబుని కలిసిన నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం**

కాటారం, జూలై 27, ప్రభాతవార్త



ఇటీవల కాటారం మండల ఏఎంసీ చైర్‌పర్సన్‌గా పంతకాని తిరుమల-సమ్మయ్య, డైరెక్టర్ల బృందం రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా శనివారం నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని నూతన కమిటీని ఆదేశించారు. తమ పట్ల నమ్మకంతో పదవులు కేటాయించిన మంత్రివర్యులకు నూతన పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, ఏఎంసీ చైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, డైరెక్టర్లు మంత్రిని పూలబొకే, శాలువాతో సత్కరించారు.

# ఘనంగా అబ్దుల్ కలాంల వర్ధంతి వేడుకలు

మహదేవపూర్, జూలై 27, ప్రభాతవార్త

మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను మహదేవపూర్ మండల ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్, మహదేవూపూర్ మండల అధ్యక్షులు ముజాహిద్, కార్యదర్శి ఖమర్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కోశాధికారి అజ్మత్ అలీ, మైనార్టీ అధ్యక్షులు సాజిద్ అలీ, ముస్లిం సోదరులు ఇర్షాద్ కురేషీ, ఇంతియాజ్ బేగ్, రెహ్మాన్ ఖాన్, సయ్యద్ షమీమ్, కాంగ్రెస్ నాయకులు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.







# ఔరోధ్యాన్ని చాటుకున్న పదవ తరగతి మిత్ర బృందం

**మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి**

**..3 లక్షల 50 వేలు అందజేత**

*రేగొండ జూలై 27 ప్రభాత వార్త :*

వాళ్లంతా కలిసి పదవ తరగతి వరకు చదువుకున్నారు. ఆ తర్వాత ఎక్కడెక్కడ వారి వారి కుటుంబాలతో కలిసి జీవనం కొనసాగిస్తున్నారు. అనుకోకుండా పదవ తరగతి వాళ్లతో చదువుకున్న ఒక స్నేహితుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఎలాగైనా మృతి చెందిన స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని అనుకున్నారు. అనుకున్నదే తడవుగా పదవ తరగతి మిత్ర బృందామంతా తల కొంత వేసుకొని మూడు లక్షల 50 వేల రూపాయలు పోగు చేసుకున్నారు. మృతి చెందిన ఆ స్నేహితుని కుటుంబానికి ఆ మొత్తాన్ని అందజేసి ఔన్నత్యాన్ని చాటుకున్నారు. 2000 01వ సంవత్సరంలో నల్లబెల్లి మండలం రుద్రగూడెంలో పదవ తరగతి చదువుకున్నారు. వారితో పదవ తరగతి చదువుకున్న గోరి కొత్తపల్లి మండలం నిజాంపల్లి గ్రామానికి రాయినేని రాజు (42) గత ఆరు నెలల క్రితం ఆరేపల్లి శివారులో రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స



పొందుతూ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం దశదినకర్మ రోజు కార్యక్రమానికి స్నేహితులంతా హాజరై మృతి చెందిన రాయినేని రాజు కుటుంబానికి మూడున్నర లక్షలు అందజేశారు. మృతి చెందిన రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పదవ తరగతి మిత్ర బృందం సభ్యులు మాట్లాడుతూ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని, అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాల్పంచుకునే ఆప్తమిత్రుడు దూరమవడం చాలా బాధాకరమని అన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆదరాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. మిత్రుడు రాజు కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి మిత్ర బృందం లక్ష ్మణరావు, జితేందర్ రాకేష్ రావు, వెంకటేష్, శ్రీనివాస్, రాంబాబు, లక్ష్మారెడ్డి, గోపి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఎస్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

*భూపాలపల్లి, జూలై 27, ప్రభాతవార్త*



భూపాలపల్లి బి ఎం ఎస్ బ్రాంచ్ కార్యాలయం ఆవరణలో ఆదివారం పోస్టర్ను వైస్ ప్రెసిడెంట్ వెలబోయిన సుజేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్యను పెంచాలని. సంస్థలో 50 శాతం ఉత్పత్తిని జరిపించాలన్నారు. కాంటాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు సీఎం పిఎఫ్ ఖాతాలు వైద్యం క్వార్టర్స్ అందజేయాలని కోరారు. బొగ్గు సంస్థల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలన్నారు. సీఎం పిఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్లైన్ చేసి పెన్షన్ సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణ ప్రభుత్వం బకాయి పడ్డ డబ్బులను సింగరేణి సంస్థకు వెంటనే చెల్లించాలని కోరారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకమును అమలు చేయాలని, పెర్క్స్పై ఐటీ రియంబర్స్మెంట్ అమలు చేయాలని బొగ్గు గనులలో భద్రతా చర్యలను పటిష్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి రేణిగుంట్ల మల్లేష్, కేంద్ర కమిటీ సభ్యులు మల్లేష్ , కోశాధికారి రఘుపతి రెడ్డి, నాయకులు తాండ్ర మొగిలి, అడపరాజు, శీలం రాజు, నాగుల రాజన్న, సాగర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

*మహముత్తారం, జూలై 27, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటీ. పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన గౌరవేని సమ్మయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆర్థిక సహాయం అందజేశారు. అంతముందు సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కండెల వినయ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ధన్సింగ్ నాయక్, ఉపసర్పంచ్ అజయ్, నాయకులు గోమాస లక్ష్మణ్, జాడీ సుదర్శన్, యువజన కాంగ్రెస్ నాయకులు రఘుపాల్, మహేష్, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు అండగా ఎరవెళ్లి విలాస్‌రావు

**-మూడు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత**

*మహాదేవపూర్, జులై 27, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలో పుట్ట రాజయ్య, రాజనాల స్వామి, ఆర్కా ధర్మక్క, ఇటీవలే మరణించగా ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు అంబట్‌పల్లి మాజీ సర్పంచ్ ఎరవెళ్లి విలాస్ రావు వారి కుటుంబాలను పరామర్శించి మూడు కుటుంబాలకు రూ.5000/-చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

# షటీల్ టీం ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్‌ఫర్సన్ దంపతులకు సన్మానం

*కాటారం, జూలై 27, ప్రభాతవార్త*

ఆదర్శనగర్ కాలనీ షటిల్ టీం ఆధ్వర్యంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య దంపతులకు ఆదివారంఘున సన్మానం నిర్వహించారు. నూతంగా నియామకం అయినా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల -సమ్మయ్యని వారి స్వగృహంలో ఆదర్శనగర్ కాలనీ షటిల్ టీం సభ్యులు శాలువా, పూలబోకేతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షటిల్ క్రీడాకారుడు, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్



మాట్లాడుతూ..ముందుగా మార్కెట్ చైర్ పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్యకు శుభాకాంక్షలు తెలుపుతూ వీరు భవిష్యత్తులో మరిన్ని పదవులు అ ది ం ో వ ా ం చా ల ని ఆకాంక్షి ం చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఆత్మకూరి కుమార్ యాదవ్, గడ్డం కొమురయ్య యాదవ్, వాసు, మరుపాక రాజేంద్రప్రసాద్, దుంపల నవీన్, నందు, ఊదరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకుని మెప్పుకోసమే

# స్థానిక బిఆర్ఎస్ నాయకుల ఆరాటం

**-యూత్ కాంగ్రెస్ మండల**

**అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్**

*కాటారం, జూలై 27, ప్రభాతవార్త*

ప్రతిపక్ష నాయకుని దగ్గర తమ ఉనికిని కాపాడుకునేందుకే స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరాటపడుతున్నారని ఆదివారం కాటారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదినం రోజు ఒక కార్యక్రమాన్ని తీసుకొని పేద కుటుంబానికి సహాయం చేయడం అంతవరకు బాగానే ఉంది. కానీ మీ నాయకుడు పుట్ట మధు ఏ కార్యక్రమం చేపట్టిన మా నాయకులు మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబులనీ విమర్శించడానికి ఒక వేదికగా ఉపయోగించుకుంటున్నరన్నారు. ఆ వేదిక కోసం మీ నాయకుడు ఎంతగా దిగజారుతున్నాడో మంథని నియోజకవర్గ ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రతిరోజు మా నాయకుల పేరు తీయనిదే మీ నాయకునికి పూట గడవదన్నారు. అలాంటి నాయకుని దగ్గర మీరు మీ ఉనికి కాపాడుకునేందుకు మా నాయకుడి మీద చిల్లర



మాటలు మాట్లాడడం సరికాదని హితవు పలికారు. మీ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉందని, ఆనాడు మీ పార్టీ మేనిఫెస్టోలో ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కారని గుర్తు చేశారు. గెలిచిన అనంతరం వాటి ఊసే లేకుండా కమీషన్లు వచ్చే ప్రాజెక్టుల మీద దృష్టి సాధించారన్నారు. ఆనాడు మీరు ఇస్తానన్న భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఆ దళిత కుటుంబానికి ఇస్తే ఈరోజు వారు ఎవరి సహాయానికి చేజాసే వారు కాదు కదా అని అన్నారు. ప్రభుత్వంలో ఉండి ఏం చేయక మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి తను రాజకీయ సన్యాసం తీసుకోక తప్పదని మతి భ్రమించి ఏ వేదిక దొరికిన అక్కడ మా నాయకుడి మీద సంస్కారహీనంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడన్నారు. మా నాయకుడు చేసినవన్నీ చెప్పుకుంటూ పోతే ఒక రోజు చాలదని, మేము ఒక చేతితో సహాయం చేస్తే రెండో చేతికి తెలియకుండా చేస్తాం అని అన్నారు. మీ నాయకుడు పదిమందితో కలిసి ఒకరికి సాయం చేసి వంద మందికి చేసినట్టు ప్రచారం చేసుకునే చరిత్ర మీదని, మరోసారి మీ నాయకుడే కాని మీరే గాని మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబుల మీద అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద ఇష్టానుసారంగా మాట్లాడితే ఇక మీదట ఊరుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, పసుల మొగిలి, మంత్రి నరేష్, సుందిళ్ల ప్రభుదాస్, జాడీ రాజేష్, రాజు నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, గంట రాజబాబు, బొడ్డు రాజశేఖర్, కుమ్మరి రమేష్, మేడిపల్లి కిరణ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ హనుమకొండ జిల్లాలను ఒకే జిల్లాగా కలిపి ఉత్తర తెలంగాణ అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దండి

పౌర సమాజం డిమాండ్జులై 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపి ఒకే వరంగల్ జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ఆదివారం హనుమకొండ నక్కలగుట్ట హరిత కాకతీయ హోటల్ లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక మరియు ఫోరం ఫర్ బెటర్ వరంగల్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన చర్చా వేదికలో జాతీయ పార్టీల జిల్లాల నాయకులు, పుర ప్రముఖులు మేధావులు పాల్గొన్నారు. సభకు



ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ అధ్యక్షత వహించగా, పుల్లూరు సుధాకర్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ వరంగల్ హనుమకొండ రెండు పరస్పరం పూరకాలని రాష్ట్ర అభివృద్ధిలో వరంగల్ ఆరు జిల్లాలన్నీ వెనుకబడి పోయాయని రాజకీయ నాయకులు చొరవ చూపాలని అన్నారు. వరంగల్ హనుమకొండ లు ఒకదాని అభివృద్ధితో మరొకటి ముడిపడి ఉన్నాయని చెప్పారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాను అభివృద్ధి కాకుండా రాజకీయ చైతన్యం ఎదగకుండా గత పాలకులు విభజించారని అన్నారు. పౌర సమాజం చైతన్యంతో హనుమకొండ జిల్లాను వరంగల్ జిల్లాలో కలపాలన్నారు. వరంగల్ హనుమకొండ జిల్లాలను కలిపి వరంగల్ జిల్లాగా మార్చాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వాలని మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ డాక్టర్ టి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వాసులు వరంగల్ జిల్లా గతం, వర్తమానం, భవిష్యత్తు ను గుర్తుంచుకోవాలని దాని రాజకీయ చైతన్యాన్ని ఉనికిని చరిత్రను అభివృద్ధి గతిని కాపాడుకోవాలని గత పాలకులు జిల్లాను ఆశాస్త్రీయంగా విభజించి అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు.సీనియర్ రాజకీయ నాయకులు సామాజిక విశ్లేషకులు కన్నెపల్లి రాజయ్య యాదవ్ మాట్లాడుతూ గత పాలకులు కొంటెతనంతో కుట్రబుద్ధితో వరంగల్ ఉమ్మడి జిల్లాను అశాస్త్రీయంగా విభజించి దీని సమగ్ర అభివృద్ధిని అడ్డుకున్నారనీ అన్నారు. అన్ని జిల్లాల కంటే వరంగల్ నగరం వెనుకబడిందన్నారు. వరంగల్ వాసులు పట్టాదారులని హనుమకొండ వాసులు ఉమ్మడి రాష్ట్రంలో చుట్టు ప్రక్కల నాలుగు జిల్లాల నుండి వలస వచ్చినవారని గుర్తుంచుకోవాలని అన్నారు. వరంగల్ వ్యాపార పారిశ్రామిక కేంద్రమని హనుమకొండ ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల కేంద్రమని అర్థం చేసుకోవాలన్నారు. వరంగల్ హనుమకొండ విభజించడం వలన వరంగల్ ఉమ్మడి జిల్లాకు ఉన్న న్యాయ వ్యవస్థ తన శక్తిని కోల్పోయిందని అన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి హనుమకొండ వరంగల్ జిల్లాలను కలపడమే ఏకైక మార్గమని అన్నారు. జిల్లా మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు చుక్కయ్య మాట్లాడుతూ వరంగల్ హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజలలో గూడు కట్టుకొని ఉన్నదని అన్నారు. సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పరిసరాల ప్రాంతాల్లో వివిధ రకాల పరిశ్రమలను అభివృద్ధి చేయాలని రెండు జిల్లాలను కలపాలని అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్నదని వరంగల్ హనుమకొండ జిల్లాలను కలపడం ప్రజల కోరిక అని భాజపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అన్నారు. వరంగల్ హనుమకొండ జిల్లాలను కలిపి కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయాలని న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు నూనె అప్పారావు అన్నారు. సీనియర్ కార్పొరేటర్ కాంగ్రెస్ నాయకులు అబూబకర్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు రెండు జిల్లాలను కలపడానికి ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ నాయకత్వం సహకరిస్తుందని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ సీనియర్ అధ్యాపకులు చరిత్రకారుడు ప్రొఫెసర్ విజయబాబు మాట్లాడుతూ ప్రపంచ గుర్తింపు పొందిన చరిత్ర సంస్కృతి కలిగిన వరంగల్ ట్రైసిటీని ఒకే జిల్లాలో తిరిగి నిర్మాణం చేయడం ఆ విధంగా అభివృద్ధి చేయడము అవసరమన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులు చిల్ల రాజేంద్రప్రసాద్ అడ్వకేట్, ప్రముఖ రచయిత తెలంగాణ మేధావి పొట్టపల్లి శ్రీనివాసరావు వరంగల్ జిల్లా ప్రాధాన్యతను పునరుద్ధరించాలనీ అన్నారు. డాక్టర్ చింతం ప్రవీణ్ కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యాపకులు మాట్లాడుతూ రెండు జిల్లాల కలిపి వరంగల్ జిల్లాగా మార్చడానికి ముందు ఈస్ట్ వరంగల్ అభివృద్ధి ప్రణాళికను ప్రజల ముందు పెట్టాలని కోరారు. ప్రముఖ విద్యావేత్త గంటా రామ్ రెడ్డి మాట్లాడుతూ పౌర సమాజం వివేకవంతంగా ఆలోచించి విభజించబడిన పట్టణాన్ని తిరిగి ఒకే జిల్లాగా మార్చాలని కోరారు. వరంగల్ పారిశ్రామికంగా వ్యాపార పరంగా అభివృద్ధి చెందిందని దానిని మరింత ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని కోరారు. చాపర్తి కుమార్ మాట్లాడుతూ వరంగల్ ఈస్ట్ అభివృద్ధి ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలనీ అన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ రెడ్ క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రిటైర్డ్ అధ్యాపకులు బాబురావు, సామాజికవేత్త సోమ రామ మూర్తి, సాయినీ నరేందర్, రైతు సంఘం నాయకులు సోమిడి శ్రీనివాస్, ఉద్యమకారులు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

# పింగిలి ఆర్థిక సదస్సు రాష్ట్ర ఆర్థిక సమస్యలను తీర్చేదిగా ఉండాలి

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూలై 27*

:పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)హనుమకొండలో శుక్రవారం రోజున "డిజిటల్ ఎకానమీ ద ఇంపాక్ట్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆన్ గ్లోబల్ మార్కెట్స్ "అనే అంశంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసిఎస్ ఎస్ ఆర్ ) హైదరాబాద్ వారి సహకారంతో కళాశాల ఎకనామిక్స్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమోళి అధ్యక్షతన ప్రారంభమైంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్,ఖమ్మం,నల్గొండ ఎం ఎల్ సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి మాట్లడుతూ తెలంగాణాలోనే అత్యంత సమర్థవంతమైన మహిళా కళాశాలగా పింగళి కళాశాలకు గుర్తింపు పొంద్నిదనీ,స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో ఈ కళాశాల మోలిక వసతుల కల్పనకు,హాస్టల్ సౌకర్యాన్ని మరింత పెంపొందించుటకు, మహిళా యూనివర్సిటీగా గుర్తించ టానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తాననిఅన్నారు. ఈ జాతీయ స్థాయి ఆర్థిక సదస్సు ఫలితాలు రాష్ట్ర ఆర్థిక సమస్యలను తీర్చేవిధంగాఉండాలని సూచించారు. గౌరవ అతిధి గా విచ్చేసిన కాకతీయ ప్రొఫెసర్,సోషల్ సైన్సెస్ డీన్ ప్రొ. వి. సురేష్ లాల్ మాట్లాడుతూ నేటి సమకాలీన పరిస్థితుల్లో కృత్రిమ మేధా నిత్య జీవితంలో భాగంగా మారిందనీ, ఆర్థిక రంగంలో పన్నెండు శాతం ఆర్థిక లావాదేవీలు డిజిటల్ ఎకానమీ ద్వారా జరుగు తున్నాయన్నారు. ఆత్మీయ అతిథిగా,ప్రధాన వక్తగా విచ్చేసిన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొ.సి హెచ్ కృష్ణారెడ్డి కీలకోపన్యాసం చేస్తూ ప్రపంచ ఆర్థిక రంగంలో వస్తు మార్పిడి కాలక్రమంలో ద్రవ్య మార్పిడిగా, డిజిటల్ ఎకానమీగా రూపాంతరం చెంది నేడు వ్యవసాయం, ఆరోగ్యం, వ్యాపారం మొదలైన ప్రతీ రంగంలో డిజిటల్ ఆర్థిక లావాదేవీలు ముమ్మరంగా జరుగుతున్నాయని,ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ సంధి దశ ఈ డిజిటల్ లావాదేవీలకు ఉత్ప్రేరకంగా పనిచేసిందని, ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ముప్పై అయిదు శాతంకు పైగా డిజిటల్ లావా దేవీలను నిర్వహిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో అతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రధానాచార్యులు మీనయ్య గ్లోబల్ మార్కెట్ లో డిజిటల్ ఎకానమీ ప్రాధాన్యతను వివరించారు. సెమినార్, కన్వీనర్ డా. పి.పద్మ జాతీయ సదస్సు యొక్క ఉద్దేశ్యాన్ని, లక్ష్యాలను, ప్రాధాన్యతను వివరించారు. ఈ జాతీయ సదస్సుకు 150 పరిశోధనా పత్రాలు వచ్చాయని ,ఇది సమకాలీన పరిస్థితుల్లో డిజిటల్ ఎకానమీ పై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ప్రాదాన్యతను సూచిస్తుందని,ఆ వ్యాసాలతో కూడిన సావనేర్ ను, కన్వీనర్ డా.పి.పద్మ రచించిన ప్రత్యేక గ్రంథాన్ని ముఖ్య అతిథి, అతిథులు, ప్రిన్సిపాల్,నిర్వాహకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు,పరిశోధకులు,ఔత్సాహికులు టెక్నికల్ సెషన్ లో తమ తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. ఇంకా ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ అకడమిక్ కో ఆర్డినేటర్ అధ్యాపకులు వివిధ విభాగాల అధిపతులు మరియు భోధన బోధనేతర సిబ్బంది,పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# హైదరాబాద్ బెంగళూరు రూట్ లో తగ్గిన లహరి ఏసి, సూపర్ లగ్జరీ బస్సు చార్జీలు

*జూలై 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైదరాబాద్ నుండి బెంగళూరుకు వెళ్ళు లహరి ఏసి బస్సులలో మరియు సూపర్ లగ్జరీ బస్సులలో చార్జీలు జూలై 26 నుండి తగ్గించినట్లు వరంగల్ 1 డిపో మేనేజర్ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. గతంలో లహరి బస్సులలో సీటుకు హైదరాబాదు నుండి బెంగళూరుకి చార్జి 1440 రూపాయలు ఉండగా ప్రస్తుతం 1250 రూపాయలకి తగ్గించినది. అలాగే స్లీపర్ కి చార్జి 1800 రూపాయల ఉండగా 1620 కి తగ్గించినది. అలాగే సూపర్ లగ్జరీ బస్సులలో కూడా హైదరాబాద్ నుండి బెంగళూరుకి చార్జి 1080 రూపాయలు ఉండగా 990 రూపాయలకి తగ్గించినారు. కావున ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సులలో క్షేమంగా సురక్షి తంగా ప్రయాణించగలరని వరంగల్ 1 డిపో మేనేజర్ శ్రీ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలిపారు.

# భద్రకాలి అమ్మవారికి మోకుదెబ్బ రమేష్ గౌడ్ ప్రత్యేక పూజలు

*జులై 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:దక్షి ణ తెలంగాణాలో ప్రతిష్టాత్మకమైన త్రి శక్తిపీఠమైన శ్రీ భద్రకాళీ అమ్మవారిని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. శ్రావణ మాసం మొదటి ఆదివారం సందర్భంగా రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి విగ్నేశ, కలష, కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే మొగళలుల కాలం నుండి విశేష పూజలందుకుంటున్న, ఎంతో మహిమాన్వితమైన శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో మా మనవడు అద్వైత్ రామ్ గౌడ్ కు అక్షరాబ్యాసం ఆలయ పురోహితులచే చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మోకు దెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రమాద భరింతంగా వృత్తిని నిర్వహిస్తున్న గీత కార్మికుల కు ప్రమాదాలు జరుగకుండా కాపాడేందుకు భద్రకాళీ ఆశీస్సులు ఎలావేళలా ఉండాలని కోరుకున్నట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పిఆర్ఓ చింతల విజయ్ కుమార్ గౌడ్, సాయి బాబా గౌడ్, సన్ లైఫ్ హాస్పిటల్ ఎం డి..అన్వేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ మాల కార్యక్రమం

*.బీబీనగర్, జూలై 27 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి 6వ వారం మాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ మండల వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి పాల్గొన్నారు.డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఆలోచన విదానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెల్లడానికి, ఈ జ..నమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. మల్లేష్ ,దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు ,మొల్గరం బాల నరసింహ్మా, జంగయ్య ,కడెం పాండు చీర ఐలయ్య, కాడిగల్ల భూపాల్,మంద శంకర్,మంద శ్రీశైలం,బొడ్డు శివబాబు, మంద భాస్కర్, మోటే మహేష్,బొడ్డు భాస్కర్,మొల్గరం భరత్, ఉపాధ్యక్షుడు చిన్నగల్ల లింగస్వామి, తదితరులుపాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఘనంగా పోచమ్మ బోనాలు

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



గోవిందరావుపేట గ్రామంలో ఆదివారం గ్రామ దేవతకు పోచమ్మ కు బోనాలను ఘనంగానిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో, పూజారి సాయి తేజ , అమ్మవారికి, అభిషేకం, అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పోచమ్మ గుడికి వరకు బోనాలు ప్రారంభం కాగా, సాంప్రదాయ ప్రకారం మొదటి బోనాన్ని, విశ్వబ్రాహ్మణులు, సమర్పించారు, అనంతరం గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ కమిటీ వారు, గ్రామ పెద్దలు, అమ్మవారికి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని, వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ వారు, గ్రామ పెద్దలు, మాచినేని బాబురావు, పెండెం హేమాద్రి, చంద్రశేఖర్ రెడ్డి, పెండెం శ్రీకాంత్, మాచినేని రాజారావు, నాగచారి,, తుమ్మల శివ, పాము నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ, ఆర్థికసాయం

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని వెల్తూర్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మాట్ల కర్ణాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మాజీ రెడ్ కో చైర్మన్ బై సతీష్ రెడ్డి లు మృతుని స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. బిఆర్ఎస్ పార్టీ తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్క రమేష్, మాజీ జెడ్పిటిసి గై అశోక్ రుద్రమదేవి, ఆషాడపు దేవేందర్, వీరమల్లు, నర్ర భద్రయ్య, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ మునిగంటి నరేంద్ర చారి, దేవేందర్, మధు, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా స్ఫూర్తితో జితేందర్ రెడ్డి అన్నదానం

*బచ్చన్నపేట జూలై 27 ,ప్రభాతవార్త:*



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు చేస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకొని మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే వీరాభిమాని ఇమ్మడి జితేందర్ రెడ్డి ఆదివారం హైదరాబాదులోనీ ,షేక్పేట్ లో జరుగుతున్న బాక్సింగ్ పోటీల్లో భాగంగా తెలంగాణ అన్ని జిల్లాల నుంచి వచ్చిన బాక్సర్లకు , అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఫోటోగ్రఫీ నూతన టెక్నాలజీ పై అవగాహన సదస్సు

*ప్రభాతవార్తఏటూరునాగారం జులై 27:*



మండల కేంద్రంలోని శీలివి గార్డెన్స్ లో ఏటూరునాగారం డివిజన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ల ఆత్మీయ సమ్మేళనంను ,రెడిన్ డిజిప్రెస్ హనుమకొండ వారి సౌజన్యంతో ఆదివారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయ మాధురి ,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గాదే లింగమూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ఏటూరు నాగారం మండల అధ్యక్షులు చిదురాల వాసు దేవ్ లు హాజరై ఫోటోగ్రఫీ పితామహులు లూయిస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు . అనంతరం వెడ్డింగ్ ఫోటోగ్రఫీ మరియు నూతన టెక్నాలజీ పై తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ,శీరీ.హుస్సేన్ అవగాహన కల్పించారు.మారుతున్న కాలాన్ని బట్టి బిజినెస్ డెవలప్మెంట్ శిక్షణ ను ఆదిలాబాద్ జిల్లాకు చెందిన శ్రీ,గాజుల.సునీల్ కుమార్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో రెడిన్ డిజి ప్రెస్ వారి నూతన ఉత్పాదనలను వెడ్డింగ్ ఆల్బమ్స్,ఫోటో ఫ్రేమ్స్ డెమోను ప్రదర్శించారు. మోడల్స్ పైన ఐశ్వర్య,రిషిత, శైలజల మీద ఫోటోగ్రాఫర్స్ కి తగు సూచనలు ఇస్తూ ఫోటోగ్రాఫర్లకు మెలుకువలను నేర్పించారు. ఈ వర్క్ షాప్ లో ఫ్యూజీ కంపెనీవారు ఫ్యూజి కెమెరా ఫోటో షూట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెరుమళ్ల.దయాకర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ.శ్రీనివాస్, గుంటుక రమేష్,కందికొండ.శ్యామ్,సహాయ కార్యదర్శి అక్కపల్లి. రాజేష్,ప్రధాన కార్యదర్శిబట్టు గోపి ,కోశాధికారి లోటపెటలసర్వేశ్వరరావు , ఏటూరునాగారం,మంగపేట, గోవిందరావుపేట ,తాడువాయి, కన్నాయిగూడెం, వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన మండలాల శీలిగి లు మరియు 200 మంది ఫోటో వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

*బచ్చన్నపేట, జూలై27 ,ప్రభాతవార్త:*

ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు కలకంటున్న సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష ్యం అని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు ఆదివారం డిసిసి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాలమేరకు మండలంలోని కొడవటూరు గ్రామానికి చెందిన నీల కనకరాజు కవితలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని కొబ్బరికాయలు కొట్టిన అనంతరం మాట్లాడారు అనంతరం లబ్ధిదారులు కనకరాజు కవితలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మా సొంతింటి కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుకొమ్మూరి ప్రతాపరెడ్డి సహకరించిన మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి పాకాల చిరంజీవి, సిద్దేశ్వర స్వామి దేవస్థాన డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి. నీల రమేష్. నీల కనకరాజు. ఇమ్మడి నరేష్, భువనగిరి శంకరయ్య .మేక రవి మిన్నలాపురం సిద్దులు. ఎండి ఇర్ఫాన్ .మిన్నెలాపురం అజయ్. తదితరులు పాల్గొన్నారు.



## కేజీవిల్ ట్రాక్టర్లు డాంబర్ రోడ్లపై నడిపితే కఠిన చర్యలు

*రఘునాథపల్లి జులై 27 ప్రభాతవార్త:*



ట్రాక్టర్లు డ్రైవర్లు ట్రాక్టర్కు కేజీ వీల్స్ వేసుకొని డాంబర్,సిసి రోడ్లపై నడిపితే కఠిన చర్యలు తప్పవని జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై దూదిమెట్ల నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ చాలా గ్రామాలలో రైతులు తమ యొక్క భూమిని సాగు చేసుకోవడానికి గాను కేజీవీల్ ట్రాక్టర్ ను ఉపయోగించడం జరుగుతుంది కానీ కొంతమంది రైతులు మరియు ట్రాక్టర్ ఓనర్లు ,డ్రైవర్లు ట్రాక్టరుకు కేజీవీల్ వేసుకొని డాంబర్ రోడ్డు మీద మరియు సిసి రోడ్డు మార్గాలలో ప్రయాణించడం వలన రోడ్డు పాడై ప్రజాధనం దుర్వినియోగం అవడమే కాకుండా ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలిగి ప్రమాదాలు జరిగే అవకాశం కలదు. కావున కేజీ వీలు వాహనదారులు తమ ట్రాక్టర్ను మెయిన్ రోడ్డు పైన కేజీ వీల్ వేసుకొని నడప రాదని, అలా ఎవరైనా కేజీ వీల్ వేసుకొని వాహనాన్ని నడిపి రోడ్డు డ్యామేజ్ చేసిన, ప్రభుత్వ ధనానికి నష్టం కలిగించిన వారిపైన చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## 2కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సహాయం

*బచ్చన్నపేట, జూలై27 ప్రభాతవార్త:*



ఆనారోగ్యం భాదపడుతున్న వ్యక్తికి వైద్య ఖర్చులకు కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన మేకల రమేష్ అనారోగ్యంతో నీలిమ ఆసుపత్రిలో చేరగా విషయం తెలుసుకొని ఆస్పత్రికి వెళ్లి రమేష్ ను మరియు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి నేను ఉన్నానని భరోసా కల్పించి మనో ధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు గాని రూ.5000 ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ కూలి పని చేసుకుంటూ రేకాడితే గాని డొక్కాడని రమేష్ కు ఆర్థిక సాయం అందించ్నినదుకు గాను శివకుమార్ కి అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు అతని వెంట కూరామ్ రాములు పిట్టల కేశవులు పట్నం శెట్టి సిద్దిరాజా కూరామ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిద్దిపేటలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

*.రఘునాథపల్లి, జూలై 27 ప్రభాత వార్త:*



నేడు సిద్దిపేటలో జరుగు భవన నిర్మాణ కార్మిక రంగంలో జరుగుతున్న బహిరంగ సభలో విజయవంతం చేయాలని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాస మల్ల కొమురయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో కేంద్రంలో వాల్పోస్టర్ గోడలకు అంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్మికుడు ఇది నా వంతు బాధ్యత అని కోరారు. కార్యక్రమంలో రఘునాథ్ పల్లి మండల కార్యదర్శి సింగపురం బిక్షపతి గ్రామ కార్మికుడు పో షా ల శ్రీనివాస్ పాలమాకుల నరేష్ తదిత కార్మికులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇండ్లుకల నేరవెర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

*బచ్చన్నపేట,జూలై27, ప్రభాతవార్త:*

ఆనాడు అయిన నేడు అయిన నిరుపేదలకు ఇండ్లు ఇచ్చి పేదల కల నేరవెర్చిన ఒకే ఒక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విధ్యానాథ్ అన్నారు. డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచన్నపేట మండలం పడమటి కేశ్వాపూర్ గ్రామంలోసుండు అశ్విని,గర్నపెల్లి శిరీష,బండారి చంద్రకళ,జంగిటి మంజుల,మేకల వెంకటమ్మ ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విధ్యానాథ్ పాల్గొన్నారు. పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏరోళ్ల నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు సుండు రవి, యూత్ అధ్యక్షులు కాయిత గణేష్,ఆరుగొండ విజయ్ కాంత్, బండారి భాస్కర్, రామ్ నర్సింలు, గిద్యాల రవి,కొమ్ము శ్రీధర్,ఎర్రోళ్ల రాజు, శ్రీనివాస్ రెడ్డి, గర్నెపల్లి వెంకటేష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతి కృషి

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

- ఫిర్దౌస్ మస్జీద్ షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త



మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతి కృషి చేయడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఫిర్దౌస్ మస్జీద్‌లోని షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను మైనారిటీ నాయకులు సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లిలో మత తారతమ్యాలు లేకుండా హిందూ ముస్లింలు కలిసి మెలిసి ఉంటారని అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని మైనారిటీ వాడల్లో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గుర్తు చేశారు. పట్టణంలో ఎన్నో ఏండ్లుగా ముస్లిం ప్రజలు పడుతున్న కబ్రిస్తాన్ (స్మశాన వాటిక) ఇక్కట్లకు తాను శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత ప్రభుత్వం ద్వారా 2 ఎకరాల భూమిని మంజూరు చేశామని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ముస్లిం పేద ప్రజల కళ్యాణం కోసం షాది ఖానా కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రంగా రెడ్డి, బొంకురి శంకర్, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షులు ఎంఏ మొయిద్, ముస్లిం మత పెద్దలు, మైనారిటీలు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్‌డిఓ బొద్దుల గంగయ్య, కమిటీ కన్వీనర్ వలస నీలయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వాసాల రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, గుండేటి రాజేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి బూర్ల లక్ష్మీ నారాయణ, తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కోమటిపల్లి సదానందం, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చందు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్, మండల అధ్యక్షులు, సబ్బని రాయమల్లు తదితరులున్నారు.

# భారీ వర్షాలు,వరదల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

-వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు

-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:






భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, యూరియా అక్రమ రవాణా నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి, హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సర్ఫరాజ్ అహ్మద్ ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల గండ్లు పడే అవకాశం ఉన్న చెరువులను ముందుగానే గుర్తించాలని అన్నారు. జలాశయాలను నీటి నిలువలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర సమయాల్లో ఆపద మిత్ర వాలంటీర్లను అందుబాటులో ఉంచాలన్నారు. యూరియా అక్రమ రవాణా జరగకుండా, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించకుండా నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. గోదాముల్లో నిలువలు పరిశీలించాలని, నిల్వల వివరాలు బోర్డులో పేర్కొని టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా తీసుకెళ్లే రైతుల వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా అధికారులు యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. యూరియాను అవసరానికి మించి వినియోగిస్తున్నారని, దీనివల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయం పట్ల రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గత సంవత్సరం డెంగీ, మలేరియా కేసులు ఎక్కడ ఎక్కువ నమోదయ్యాయో ఆ ఏరియాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల మందుల నిల్వలు అందుబాటులో ఉంచాలని, ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని, ఇంటింటికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వరద విపత్తుల సాయం కోసం కలెక్టరేట్, మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లను అలర్ట్ గా ఉంచామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 7 డెంగ్యూ, 1 మలేరియా కేసులు నమోదయ్యాయని తెలిపారు. జిల్లాలో సాధారణ సగటు వర్షపాతం 339.1 కాగా 371.7 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదయిందని తెలిపారు. లోయర్ మానేరు జలాశయంలో 24 టీఎంసీల కెపాసిటీ కి గాను 6.49 టిఎంసిల నీటి నిల్వ ఉందని, 1000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉందని తెలిపారు. జిల్లాలో కోళ్ల ఫారాలు, పరిశ్రమలలో యూరియా అక్రమ వినియోగంపై తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-రాజన్న గోశాలలో రైతులకు 85 జతల కోడెల పంపిణీ

-వన మహోత్సవంలో కొబ్బరి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాల నుంచి రైతులు తీసుకున్న కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ లో ఉన్న వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని 85 జతల కోడెలను 170 జీవాలను అర్హులైన రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుకేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కోడె స్థితిగతులపై ఆరా తీస్తారని తెలిపారు. కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే వన మహోత్సవంలో భాగంగా గోశాల ఆవరణలోని రోడ్డు వెంట కొబ్బరి మొక్కలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి నాటారు. అనంతరం గోశాలలో పరిశీలించి.. అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ రాధాభాయి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తదితరులు ఉన్నారు.

# పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో జిపిఓ గ్రామ పాలనాధికారి లైసెన్స్ ల్యాండ్ సర్వేర్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు జగిత్యాల జిల్లా



కేంద్రం లోని ఎస్ కే ఎన్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ !! పీజీ కళలశాలలో ఆదివారం రోజు నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ మరియు గ్రామ పాలన అధికారి పరీక్ష లు నిర్వహించిన పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని పరీక్ష హాల్లో తిరిగి పరీక్షలు రాస్తున్న వారినిపరిశీలించడ జరిగింది. లైసెన్స్ సర్వేయర్ పరీక్షకు మొత్తం 148 అభ్యర్థులకు గాను 127 మంది హాజరు అయినారు. అలాగే గ్రామ పాలన అధికారి అభ్యర్థులు 29 గాను 21 మంది హాజరు అయినారు. పరీక్షల నిర్వహణ పట్ల కలెక్టరు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ అరిగేల అశోక్, పరిశీలకుడు ఎస్సీ అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, నోడల్ అధికారి ఆర్.వెంకట్ రెడ్డి, ఆర్డీవో జీవకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ స్పందన,శ్రీనివాస్ తహసీల్దార్లురియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపాలనాధికారి,సర్వేయర్ల పరీక్షను సమీక్షించిన అడిషనల్ కలెక్టర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామపాలన అధికారుల(జి. పి.ఓ) నియామక పరీక్ష, లైసెన్స్ సర్వేయర్ల ఫైనల్ పరీక్ష ను అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సమీక్షించారు. వీఆర్వో,వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకువారిని గ్రామ పాలన అధికారులుగా నియమించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.ఈ మేరకు జిపిఓ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వీఆర్వో, వీఆర్ఏలకు గతంలో ఒకసారి పరీక్ష నిర్వహించగా 172 మంది వీఆర్వో వీఆర్ఏలు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్ష కోసం మరోసారి ప్రభుత్వం అవకాశం కల్పించగా 37 మంది దరఖాస్తు చేసుకొని 30 మంది వీఆర్వో వీఆర్ఏలు ఆదివారం పరీక్ష రాశారు. అదేవిధంగా లైసెన్సుడ్ సర్వేయర్ శిక్షణ పొందుతున్న 274 మంది అభ్యర్థులకు తుది పరీక్షను ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఇందులో 233 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు.



# తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది

**కాంగ్రెస్ కు కారు కాల్చి వాత పెట్టే సమయం వచ్చింది..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి...**

**భూపాలపల్లి నియోజవర్గ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని కేటీఆర్ అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని



కేటీఆర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మాట్లాడుతూ.. రూ.70 వేల కోట్లు రైతుబంధు వేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బీఆర్ ఎస్ కార్యాలయంలో బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి అధ్యక్షన ఏర్పాటు చేసిన సమావేశానికిహాజరైనారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...అదే కాంగ్రెస్ పాలనలో ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే రైతుబంధు పడుతుందని తెలిపారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు. కరోనా సంక్షోభంలోనూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేసీఆర్ ఆపలేదని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఎరువుల కోసం యుద్ధం చేయాల్సి వస్తోందని తెలిపారు. .కాంగ్రెస్ పాలనలో యూరియా బస్తాల కోసం రైతులు క్యూలైన్‌లో నిలబడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక ఆధార్ కార్డుపై ఒక యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. భర్త, కొడుకు ఆధార్ పేరు మీద రెండు యూరియా బస్తాలు ఎక్కువ తీసుకుందని ఓ మహిళ మీద నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని గుర్తుచేశారు. సంగెం మండలం నల్లబెల్లి ఊరిలో ఓ మహిళ తన ఆధార్ కార్డు, తన భర్త కొడుకుల ఆధార్ కార్డులు చూపించి 3 యూరియా బస్తాలు తీసుకున్నదని.. ఆ బస్తాలతో ఇంటికి వెళ్తుంటే పోలీసులు ఆపి, ఆ మహిళ మీద నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వంలో యూరియా బస్తాలు తీసుకుంటే, ఏదో మర్డర్ చేసినట్టు మహిళా రైతులు అని కూడా చూడకుండా నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ఏడాదికి బీసీల సంక్షేమానికి రూ.20వేల కోట్ల బడ్జెట్ పెడతానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని కేటీఆర్ విమర్శించారు. కరోనా సమయంలో కూడా కేసీఆర్ సంక్షేమ పథకాలను మాత్రం ఆపలేదని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. మేం ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదని తెలిపారు. లంకె బిందెలు, గల్లా పెట్టెలు కాదు.. ప్రభుత్వాన్ని నడపడానికి దమ్ము ఉండాలని అన్నారు. చేతకాని



వాళ్లు నడిపితే పరిపాలన ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యాక మన కష్టాలన్నీ తొలగిపోతాయని ధీమా వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ నేతలకు బుద్ధిరాదు.. కేటీఆర్ ఆగ్రహం..**

త్వరలో జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ది చెప్పాలని, కాంగ్రెస్ నాయకులకు కర్రు కాల్చి వాత పెట్టాలని, కాంగ్రెస్ పాలకులు డబ్బులు దండుకోవడానికే పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.కాంగ్రెస్ పాలకులు డబ్బులు దండుకోవడానికే పనిచేస్తుస్తున్నారని టెండర్లు పిలిచి ప్రజాధనం లూటీ చేశారని అన్నారు. అవినీతిపై అసెంబ్లీలో నిలదీస్తామని తెలిపారు.కమీషన్లు వచ్చే చోటనే కాంగ్రెస్ పాలకులు పనిచేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గృహలక్ష్మీ ౖ పథకం కింద మహిళలకు 3వేల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. పథకం పేరు మార్చి లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరినప్పటికీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న 3వేల మందికి లబ్ధి చేకూరే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఆరు గ్యారంటీలని చెప్పి కాంగ్రెస్ నేతలు ప్రజలను బురిడీ కొట్టించారని కేటీఆర్ ఆరోపించారు. ఇంట్లో ఉన్న అత్తాకోడళ్లకు పింఛన్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని అన్నారు. అత్తకు రూ.4వేలు, కోడలికి రూ.2500 ఇస్తామని ఇచ్చింది లేదని చెప్పారు. ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని తెలిపారు. కల్యాణలక్ష్మీ ౖ కింద తులం బంగారం అని చెప్పి మభ్యపెట్టారని మండిపడ్డారు. రైతుబంధు రూ.15వేలు ఇస్తామని రెండు నెలలు ఎగ్గొట్టారని అన్నారు. ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తోందని తెలిపారు. సమయం దొరికినప్పుడే కాంగ్రెస్ నేతలకు వాత పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ నేతల బెదిరింపులకు ఎవరూ భయపడొద్దని స్పష్టం చేశారు. కర్రుకాల్చి వాత పెట్టకపోతే కాంగ్రెస్ నేతలకు బుద్ధిరాదని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో ఎరువుల కోసం క్యూలైన్‌లో నిలబడిన రోజులు ఉన్నాయా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రికి సమయానికి యూరియా ఇచ్చే సోయి లేదని విమర్శించారు. కోటిమందిని కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన తీర్పిస్తే దిగి వచ్చి పథకాలు అమలు చేస్తారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇంటికి వచ్చిన మన బీఆర్ఎస్ నాయకులను ఆదరించాలని కోరారు. కేసీఆరే వచ్చిండని కడుపులో పెట్టుకుని చూసుకోవాలన్నారు.సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి, నన్నపనేని నరేందర్, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ఆయా మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ప్రద ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొగత జలపాతాల సందర్శన రద్దు

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,*



భారీ వర్షాల కారణంగా బొగత, స్థానికంగా ఉన్న ఇతర జలపాతాలను సందర్శకుల భద్రత దృష్ట్యా తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందని, ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గరకు వెళ్ళవద్దనీ, పర్యాటకులు పర్యటించకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఇతర ప్రాంతాలు ముత్యందార జలపాతాలు, కొంగల జలపాతాలు, మామిడిలోద్ది జలపాతాలు, కృష్ణపురం జలపాతాలు మొదలైన వాటిని కూడా పర్యాటకుల భద్రతా కారణాల దృష్ట్యా శాశ్వతంగా మూసివేయడం జరిగిందని, ఈ జలపాతాలను సందర్శించడానికి అనుమతి లేదని, ఈ సూచనలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించి, కేసు నమోదు చేయడం జరుగుతుందని, తిరిగి పై జలపాతాలను సందర్శించే తేదీలను తర్వాత ప్రకటిస్తామనీ ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్. 18004257109 ల్యాండ్ లైన్ నెంబర్ లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని, ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు.ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## పర్యాటక కేంద్రంగా జంపన్న వాగు

**పూజారులుసూచనవల మేరకె గద్దెల పనులు**

**150 కోట్లతో జాతర అభివృద్దీ**

**దేవతలనుదర్శించుకున్నమంత్రి**

*మేడారం ప్రభాతవార్తజూలై 27*



జాతరకు వేలాదిమంది భక్తులు వస్తు, జంపన్న వాగులో పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఈవాగును పర్యాటక కేంద్రంగా అభివృద్ది చేస్తెభాగుంటుందని సీతక్క అన్నారు ఆదివారం, మేడారం వచ్చిదేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. మంత్రిసీత ,మార్కెట్ కమిటి చిర్మెన్ లకు పూజారులు, ఎండొమెంట్ అధికారులు ఘనస్వాగతం పలికారు .ఈముగ్గురు ప్రముఖులకు దేవతల ప్రసాదం సమర్పించి శాలువలతొ శన్మానించారు, అనంతరం విలేకర్లతొ మంత్రిసీతక్క మాట్లాడుతు జాతరను ఆదివాసి సంప్రదాయలను ముందుతరాలకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచినందుకు ప్రభుత్వం ముందుచూపుతొ 150 కోట్లనిధులను కేటాయించి నట్లు తెలిపారు. భక్తులు, పర్యాటకులు ఎల్లప్పుడు వాగును సందర్శించుతున్నందున జంపన్నవాగును పర్యాటక కేంద్రంగా రూపొందించుటకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు, అమ్మవార్ల గద్దెలను అభీవృద్ది చేసేందుకు పూజారులు అభిప్రాయం మేరకె పనులు చేస్తారని సూచించారు. ఈచకర్యక్రమంలొ అధికారులు, పూజారులు కాంగ్రేసు నాయకులు, మార్కెట్ కమిటి, గ్రంథాలయ కమిటి చైర్మెన్లు ఉన్నారు.



# విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి**

*వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త*

పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని!!తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు.వరంగల్ పట్టణంలోని ఉర్స్ కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి "నైతిక నియమాలు మీడియా చట్టాలు" అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ



సులభం అవుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచూరించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, వర్కింగ్ జర్నలిస్ట్.. నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు. భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ, ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరఫున నిర్వహిస్తామని అన్నారు.!!ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు మీడియా , ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్, బ్యూరో ఆఫ్ నెట్వర్క్ వెలుగు ఇంచార్జ్ చిల్ల మల్లేశం మాట్లాడుతూభాష, తప్పొప్పులు, దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు.ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పదజాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు.ఈ కార్యక్రమం లో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు, మేనేజర్ శైలేష్ రెడ్డి,టియుడబ్ల్యూజే (ఐ జె యు) అద్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్ ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్ తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్,డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# మారణ హోమాన్ని నిలిపివేసి కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

**-పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు**

*కాటారం, జూలై 27, ప్రభాతవార్త*

ఆదివాసీ మారణ హోమాన్ని నిలిపివేసి కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి. ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో మధ్య భారతంలో ఆపరేషన్ కగార్తో సాగుతున్న ఆదివాసుల హననానికి వ్యతిరేకంగా ఆదివారం కాటారం మండలకేంద్రంలోని అయ్యప్ప కల్యాణ మండపంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ ముడిమడుగుల మల్లన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు మాట్లాడుతూ..1996 పేసా చట్టం, 2006 అడవి హక్కుల చట్టాన్ని అమలు పరచకుండ నరమేధాన్ని కొనసాగిస్తూ ఆదివాసీల ఉద్యమాలకు నిశ్శబ్దం చేసి వనరులను కార్పొరేట్‌లకు అందించడానికి మోడీ, అమిత్‌షా చేస్తూన్న ఆర్థిక విధానాలను ఖండించారు. గత పదిహేను నెలల కాలంలో 600 మంది అమాయక ప్రజలను బూటకపు ఎన్ కౌంటర్ పేరిట చంపారని ఆరోపించారు. వేదిక కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ..ఆదివాసీ అడవి ప్రాంతంలో సైన్యాన్ని దింపడం కోసం, వనరులను రవాణా చేయడం కోసం రోడ్డును నిర్మించి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఇది ఆదివాసీలా అభివృద్ధికి ఎలాంటి ఉపయోగం లేదని కనీసం వారికి సైకిల్‌లు కూడా లేవని అన్నారు. అంతే కాకా భేటీ బచావో భేటీ పడావో అని నినాదం ఇస్తూ అడవిలో ఆడబిడ్డలను




చంపుతున్నారని అన్నారు. మావోయిస్టు పార్టీతో తప్పనిసరిగా చర్చలు జరిపి ఉద్యమకారుల, ఆదివాసులు జీవించే హక్కులను కాపాడాలని, అంతేకాకుండా మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటించినందున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శాంతి చర్చలు జరిపి ఆదివాసుల జీవించే హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.

-సభలో చేసిన తీర్మానాలు..

1) ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి
2) ఆదివాసీల మరణాహోమాన్ని నిలిపివేయాలి
3) కాల్పుల విరమణ పాటించి, చర్చలు జరపాలి..
4) ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం కూడా కాల్పుల విరమణ ప్రకటించి, పర్యావరణాన్ని, అటవీ సంపదను కాపాడాలన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ నాగ భూషణం, పీడిఎం రాష్ట్ర కార్యదర్శి చంద్రమోళి, సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్. వేదిక కో కన్వీనర్ మర్వాడీ సుదర్శన్,వరంగల్ సిఎల్‌సీ కార్యదర్శి సారంగపాణి,బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు ఐతే బాపు, బాలసాని రాజయ్య, గుమ్మడి కొమురయ్య, రామిల్ల బాపు టి.రత్నకుమార్, తాళ్లపల్లి లక్ష్మణ్, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకరి మల్లేష్,గడ్డం లక్ష్మణ్,ఎరుకల రాజన్న, పొన్నం రాజమల్లయ్య,నారా వినోద్, దుర్గం నగేష్, రైతు కూలి, స్వామి సంఘం నాయకులు ఎల్.భీమన్నా, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతక్క, మంచిర్యాల జిల్లా కార్యదర్శి జైపాల్ సింగ్, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*

ములుగు జిల్లా కలెక్టరేట్ లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా లో భారీ వర్షాలు, వరద నిర్వహణ పై ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా, ఐఏఎస్ పర్యటన నేడు ములుగు జిల్లాలో ఉన్నందున, ఐటిడిఏ,ఏటూరునాగారం సమావేశ మందిరంలో ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం సందర్భంగా,ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.




# మాటా నిలబెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**-కేటీఆర్ చేతుల మీదుగా జ్యోత్స్నకు రూ.2లక్షల చెక్కు అందజేత**

*కాటారం, జూలై 27, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రానికి చెందిన గంట జ్యోత్స్న ఎంబీబీఎస్ కోర్సు పూర్తయ్యే వరకు ఖర్చులు భరిస్తానని మాట ఇచ్చిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తన మాట నిలబెట్టుకున్నారు. రెండు రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా ఏడాదికి ఖర్చు అయ్యే రూ.2లక్షల సాయం అందిస్తానని జ్యోత్స్న కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో ఆదివారం భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేట గ్రామంలోనీ శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్‌లో గంట జ్యోత్స్నకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా రూ.2లక్షల చెక్కును అందజేశారు. మాట ఇచ్చి తన భవిష్యత్‌కు బంగారు బాట వేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు జ్యోత్స్న కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణి-రాకేష్, వారి వెంట మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, గాలి సడవళి, కొండగోర్ల వెంకటస్వామి, జక్కు శ్రావణ్, నరివేద్ది శ్రీనివాస్, వంగల రాజేంద్రాచారి, చీమల వంశీ, గుండ్లపల్లి అశోక్, ఉప్పు సంతోష్, శ్రీరాముల రజినీకాంత్, గాజుల విక్రమ్, ప్రమోద్, జాడి శేఖర్ తదితరులు పాల్గోన్నారు.

# కాళేశ్వరంలో శ్రావణ సందడి..

**-ఆలయంలో కొనసాగుతున్న ప్రత్యేక పూజలు**

**-ఆదివారంతో ఆలయంలో కిక్కిరిసిన భక్తులు**

**-సెలవు దినంతో సుదూర ప్రాంతాల నుండి భక్తుల రాక**

**-స్వామి వారిని దర్శించుకున్న భక్తజనం**

*కాళేశ్వరం, జూలై 27, ప్రభాతవార్త*



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర- ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు కిక్కిరిసి పోయారు. శ్రావణ మాసం మొదటి ఆదివారం కావడం సెలవుదినం కావడంతో ఆయా ప్రాంతాల నుండి భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు పోటేత్తారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ ప్రాతంఆల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తరలి వచ్చారు. శ్రావణ మాసం అంతా చాలా మంది ఉపవాసాలతో, నియమ నిష్టలతో ఉంటుంటారు. ఉదయం నుండి మాసం అంతా ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆలయాలల్లో భక్తులు పూజలు నిర్వహిస్తుంటారు. దీంతో శ్రావణ మాసం అంతా ఆధ్మాత్మిక వాతావరణంతో పులకించి పోతుంది. ఏగ్రామాన్ని చూసినా కానీ శ్రావణ మాసంలో అత్యంతగా ఆలయాల్లో, తమ ఇండ్లలో కూడా నియమనిష్టలతో ఉంటూ స్వామి వారి కృపఖు పాత్రులవుతుంటారు. ఆదివారం ఉదయం నుండే గోదావరి పరివాహక ప్రాంతాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శుభానంద దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చనలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. దీంతో ఆలయ ప్రాంగణం అంతా శ్రావణ మాస సందడి నెలకొంది.

# జిల్లా మహాసభ విజయవంతం కోరుతూ కరపత్రం ఆవిష్కరణ



**రాజాపేట, జూలై 27 (ప్రభాతవార్త)**
రాజపేట మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆదివారం కరపత్రము ఆవిష్కరణ జరిగింది. భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్లో ఆవిర్భవించి వచ్చే డిసెంబర్ నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా జిల్లా మహాసభలో రాష్ట్ర మహాసభలు గ్రామాలలో ఎర్రజెండాలు ఎగురవేసుకొని పేదల పక్షాన నిలబడి ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసి చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని ఈ సందర్భంగా సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం గుర్తు చేశారు. భారతదేశంలో ఫ్యూడల్ వ్యవస్థ పోవాలని తెలంగాణ రాష్ట్రంలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా దొరతనాలు పోవాలని వెట్టిచాకిరి రద్దు కావాలని దున్నేవానికి భూమి కావాలని ఎన్నో పోరాటాలు చేసినటువంటి చరిత్ర ఉన్నదన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీకి 4500 మంది ప్రాణ తర్పణ తోటి ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రం అటువంటి దానికి గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చేయుట కొరకు రాజపేట మండలంలోని గ్రామాలలో సమస్యల పైన వలిగొండలో జరిగే జిల్లా మహాసభలలో చర్చించి సమస్యల పైన నివేదికలు తయారుచేసి అటు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు సమర్పించి హక్కుల కోసం ఎన్నికల హామీలను అమలు చేయమని, పేద వాళ్ళందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఈ నివేదికల ద్వారా ప్రభుత్వానికి తెలియపరచడం జరుగుతుందని చెప్పారు. రాజపేట మండలం నుండి గంధ మల్ల రిజర్వాయర్ పనులను వేగవంతం చేసి ఆలేరు నియోజకవర్గానికి సాగునీరు అందించాలని 1.5 టీఎంసీలను ఐదు టీఎంసీలుగా పెంచి సాగునీరు అందించాలని ఈ మహాసభలలో తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు కూనమినేని సాంబశివరావు రాష్ట్ర కార్యదర్శి కూడా పల్లా వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా నాయకులంతా పాల్గొని ఈ కార్యక్రమాల్లో భవిష్యత్తు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. జూలై 29న వలిగొండలో జరిగే ఈ మహాసభలను విజయవంతం చేయాలని చిగుళ్ల లింగం కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మండల సహాయక కార్యదర్శి మండల నాయకులు దయ్యాల సిద్దులు మూల పోచయ్య ఒగ్గు కరుణాకర్ దంతసారపు లక్ష్మీ స్రవంతి తదితరులు పాల్గొని ఈ మహాసభలకు రాజపేట మండలం నుండి 25 మంది డెలిగేట్లు వెళ్లేందుకు నిర్ణయం జరిగిందన్నారు.

# కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక



**...ఆలేరు జూలై 27 (ప్రభాతవార్త)**
ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఆదివారం మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కోకన్వీనర్ జీవిలికపల్లి సత్యనారాయణ అధ్యక్షతన మందనపల్లి నూతన కుమ్మరి సంఘం ఎన్నిక నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా దివిలికపల్లి విష్ణు, ప్రధాన కార్యదర్శిగా విజ్జగిరి హర్షవర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, "కుమ్మరి సంఘం ఐక్యతతో ముందుకు సాగాలి. పూర్వీకులు సాగించిన సంప్రదాయ వృత్తులను కాపాడుతూ భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలి. సంఘ కార్యాచరణలు మన సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలి" తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్జగిరి లక్ష్మీనారాయణ, గంగదారి సత్తయ్య, గంగదారి పరమేష్ (పెద్ద), గంగదారి పరమేష్ (చిన్న), గంగదారి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్ల పోటీకి బీజేపీ సిద్ధం

**యాదగిరిగుట్ట జూలై 27 (ప్రభాత వార్త)**



యాదగిరిగుట్ట మండలంలోని లక్ష్మీ నరసింహ మినీ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల మండల కార్యశాల మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి అధ్యక్షతన జరిగింది, ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు,ఇదివరకు కాంగ్రెస్ పార్టీకి మరియు టిఆర్ఎస్ పార్టీకి స్థానిక సంస్థల్లో ప్రజలు అవకాశం ఇచ్చారు ఇప్పుడు ఒకసారి బిజెపి పార్టీకి ఇవ్వమని కోరారు,కాంగ్రెస్ పార్టీకి మరియు టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరని బిజెపి పార్టీకి స్థానిక సంస్థల్లో పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వం నడపడంలో విఫలమైందని అన్నారు మండలంలో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలకు అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని మెజార్టీ స్థానాలు గెలుస్తామని అన్నారు పోటీ చేస్తున్న అభ్యర్థులను సమిష్టి కృషితో పనిచేసే గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కో కన్వీనర్ గంధమల్ల మహేష్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి సత్యనారాయణ, కళ్ళెం శ్రీనివాస్ మండల కార్యదర్శి గోపగాని ప్రసాద్ గౌడ్ , దొంత భరత్, సత్యనారాయణ, రమేష్ కిసాన్ మోర్చా వీరస్వామి మండల కోశాధికారి పారాజీ లక్ష్మయ్య మండల కార్యదర్శి చింతల సునీత,మంగ మహేందర్, కర్రె మహేందర్, కర్రె శ్రీకాంత్,పల్లెపాటి బాలయ్య, సిద్దులు, ఉపేందర్, నగేష్, స్వామి, భాను ,చింతల శ్యామ్, రాజు తదితరులు పాల్గొన్నారు

# వైద్య చికిత్సకు ఎల్ఓసి అందజేత

**తుర్కపల్లి, జూలై 27 (ప్రభాతవార్త)**



తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామానికి చెందిన జాలిగాం ఏసుదాస్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స ఎమ్మెల్యే సహకారంతో లక్ష రూపాయల ఎల్ ఓ సి ని కాంగ్రెస్ నాయ కులు ఆదివారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు పనగట్ల సుదర్శన్, గడ్డమీది నిఖిల్ గౌడ్, ఇంద్రపాల కృష్ణ, ఆంజనేయులు ,ప్రవీణ్, మేకల రామచంద్రం, కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు

# శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక సహస్ర పారాయణం



**రాజపేట, జూలై 27 (ప్రభాతవార్త)**
రాజపేటలోని మహిమాన్విత సకల దేవత నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక సహస్ర పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో లలిత సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా పఠనం, గోవింద నామార్చనలు, అమ్మవారికి అష్టోత్తర నామార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపాక భాగ్యలక్ష్మి, రాపాక వైష్ణవి, బీర్ల భాగ్యలక్ష్మి, భోగ లత, రంగ లక్ష్మి, చామకూర అరుణ, కోటోజు మహేశ్వరి, పెంట రజిత, మిట్టపల్లి పుష్ప, బల్ల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ



**తుర్కపల్లి, జూలై 27 (ప్రభాతవార్త)**
తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు బోనాలతో గ్రామంలో డప్పు వాయిద్యాలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలు పండి ఆనందోత్సాహాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపి జెండా ఎగర వేయాలి



**తుర్కపల్లి, జూలై 27 (ప్రభాతవార్త)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగర వెయ్యాలని బీజేపి రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ మండలంలో 10 ఎంపీటీసీ స్థానాల్లో ఎనిమిది, ఒక జడ్పిటిసి బిజెపి పార్టీ కైవసం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యాట పెంటయ్య, జెడ్పిటిసి మండల కన్వీనర్ కొక్కొండ లక్ష్మీనారాయణ ,రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేంద్రనాయక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, నాయకులు జక్కుల వెంకటేశం ,శంకర్ నాయక్, భీమరి కుమార్, ఏడుముల ఆంజనేయులు, కందు కూరి చల్మయ్య, చిలుకూరి రమేష్, పాముల రామచంద్రం, గొర్ల రామ చంద్రం, బోరెడ్డి పురుషోత్తంరెడ్డి, దొంకేన రాజు గౌడ్, గోనే కృష్ణ, మోత్కుపల్లి భిక్షపతి , చిలుకూరి రమేష్ , పెండెం నరసింహులు, ఆకుల భాస్కర్, మహేష్, గాదె కృష్ణ, బత్తుల అనిల్ కుమార్, లాలూ నాయక్, వేణు, మలోత్ సురేష్ నాయక్, ఇస్లావత్ వెంకటేష్ పాల్గొన్నారు

# భోగ హరినాథ్‌కు సత్కారం



**రాజాపేట, జూలై 27 (ప్రభాతవార్త)**
రాజపేట మండ లం బేగంపేట గ్రామానికి చెందిన రచయిత, కవి భోగ హరినాథ్ కు ఆదివారం భువన గిరిలో జరిగిన ప్రత్యేక కార్యక్ర మంలో ఘనంగా సత్కారం జరిగింది. డాక్టర్ సి.నారాయణరెడ్డి 94వ, జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భోగ హరినాథ్ ను అభినందిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నందిని సిద్ధారెడ్డి లు సత్కరించారు.

# వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నర్సంపేట, జూలై 27, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన సిటిజన్స్ క్లబ్ నర్సంపేట యందు నిర్వహించిన వరంగల్ జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరంగల్ జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన అధ్యక్షులుగా పరికి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా యాట రవికుమార్‌ముదిరాజ్, కోశాధికారిగా రచ్చ భవానిచందు, ఉపాధ్యక్షులుగా ఇటుకాల దేవేందర్, కందకట్ల సతీష్, ఇరుగుదిండ్ల వెంకటరత్నం, నాడం సంతోష్‌పటేల్, సహాయ కార్యదర్శులుగా ఒరుగంటి మహేష్, ఉరుసుల శేఖర్‌యాదవ్, కుంట విజేందర్‌యాదవ్, పడిశాల సురేష్, క్రీడల సెక్రటరీగా మాదాసి అజయ్‌కుమార్, సాంస్కృతిక సెక్రటరీగా పుల్లూరి సుమన్‌గౌడ్,



మీడియా సెక్రటరిగా సిరపురుపు మహేష్, కార్యవర్గ సభ్యులుగా వజ్జ రాజేష్, ఉడుతుల శ్రీకాంత్‌ముదిరాజ్, కడారి అశోక్, మైదం రాజశేఖర్, కీర్తి శివప్రసాద్, ఎండి.రియాజుద్దీన్, భూక్య చందు, ఈక కృష్ణ, బుర్క మహేందర్, తోలం సూర్యం, దుగ్గిడి సురేష్, భూక్య జగన్, వనపర్తి మౌనిక, బిజ్జ సంధ్యారాణి, దొమ్మటి గణేష్, దొడ్డ కిరణ్‌యాదవ్, కొత్త రాముగౌడ్, కుంట సురేష్‌ముదిరాజ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ యొక్క ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్లుగా వరంగల్ జిల్లా ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీ సోనబోయిన సారంగపాణి, ఎస్‌జీఎఫ్ఐ అసిస్టెంట్ సెక్రటరీ కందుల స్వామిగౌడ్, నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి రవీందర్‌గౌడ్‌లు వ్యవహరించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి మంచి క్రమశిక్షణతో వ్యాయామ విద్యకు అసోసియేషన్‌కు గుర్తింపు తీసుకొచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వరంగల్ జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం కార్యవర్గంకు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలియజేశారు.

## అరాచకమైన కాంగ్రెస్ పాలనను ఎండగడుదాం

నర్సంపేట, జూలై 27, ప్రభాతవార్త

అరాచకమైన కాంగ్రెస్ పాలనను ఎండగడుదామని మాజీ కౌన్సిలర్, పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నాగిశెట్టి పద్మ ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నర్సంపేట పరిధిలో గల పదో వార్డులోని పోచమ్మ తల్లి ఆలయంలో ప్రతి ఏటా నర్సంపేట ఆడపడుచులందరు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాల పండుగను బ్రష్టు పట్టిస్తూ వివాదాలకు తెరలేపుతున్న కాంగ్రెస్ నాయకులు మొన్నటి వరకు సోషల్ మీడియా వేదికగా అనేకమైన వ్యక్తిగత ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకులు వారికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వాటిని ఎండగడుతూ ఏదైనా తగినా ఆధారాలతో నిరూపించమని తాజా మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ 24 సమయం ఇచ్చి చర్చకు రావాలని సవాల్ విసరగా దానిని తట్టుకోలేక ఎదుర్కోలేక తోక ముడిచిన కాంగ్రెస్ నాయకుల వైనం అందరికి తెలిసిందే దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ వాదుల ప్రతి ఏటా బోనాల పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీని రెండు రోజుల క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని చూసి తట్టుకోలేని పరిస్థితిలో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులు అట్టి ఫ్లెక్సీ ఉండకూడదని మాజీ కౌన్సిలర్ యొక్క పేరు కూడా ఉన్నటువంటి పోచమ్మ తల్లి గుడి యొక్క బోర్డును తొలగించి, రాత్రికి రాత్రే తొలగించారని దీనిపై పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు అధికారులు అట్టి దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని గుండాగిరిని తలపించే కాంగ్రెస్ నాయకుల పాలనకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

## మత్తడి పోస్తున్న ముగ్దుంపురం ఊరచెరువు

చెన్నారావుపేట, జూలై 27, ప్రభాతవార్త

మండలంలోని ముగ్ధుంపురం ఊరచెరువు మత్తడి పోస్తూ పరవళ్లు తొక్కుతుంది. గత వారం రోజులుగా కురిసిన ఓ మోస్తారు భారీ వర్షాలతో చెరువులోకి వరద ప్రవహించింది. సమీపంలోని గురిజాల అక్కల్‌చెడ ప్రాంతాల్లోని చెరువులు, కుంటల నుండి వరద నీరంతా భారీగా ప్రవహించింది. దీంతో ముగ్ధుంపురం ఊర చెరువు పూర్తిస్థాయిలో నిండుకొని మత్తడి పోయసాగింది. రాత్రి నుండి మొదలుకొని మత్తడి ఆదివారం వరకు కొనసాగుతూనే ఉంది. కాగా ఇన్ని రోజుల పాటు వర్షాలు లేక చెరువులు నిండుతాయో లేవోనని ఆందోళన చెందిన ఆయకట్టు రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు. ఇక ఈ ఏడాది రెండు పంటలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని వారు సంతోషించారు. అలాగే మత్సకారులు సైతం సంతోషించారు.



## అన్నదాతకు యూరియాను చెరువులో ఉంచాలి

నర్సంపేట, జూలై 27, ప్రభాతవార్త



అన్నదాతకు యూరియాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చేరువలో అందించాలని యూరియా కృత్తిమ కొరత లేకుండా ప్రభుత్వ అధికారులు చూడాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పంజాల వెంకట్‌గౌడ్, భూపతి లక్ష్మినారాయణలు కోరారు. వర్షాలతో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభం తిరిగి యూరియా కొరకు సమయం వెచ్చించి నష్టపోతున్న రైతన్న యూరియా కొరకు మహిళా రైతులు రైతులు ఎదురుచూస్తున్నారని, ఎరువును రైతులకు మరింత అందుబాటులో ఉంచాలని, గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతన్న తమ యొక్క వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారని ఇందులో భాగంగా తమకు అవసరమైన మొక్కజొన్న పత్తి, కంది వేరుశనగ తదితర పంటల కొరకు తెలంగాణ రైతాంగం విరివిగా యూరియాను వాడుతారని ఇందులో భాగంగా వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తమ వ్యవసాయ భూముల్లో వేసినటువంటి పంటలకు యూరియా ప్రధానమని ప్రతి రైతు పత్తి, మొక్కజొన్న, వేరుశనగత దితర పంటలకు యూరియాను ఎక్కువ వేస్తారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ తెలంగాణ రైతంగానికి యూరియా ఇస్తున్నా కూడా ప్రతి రైతుకి రెండు బస్తాలు చెప్పుతున్నప్పటికి రైలందరికి సరైన సమయంలో యూరియా తమ అమసరాల కొరకు సరిపోవడం లేదన్నారు. వ్యవసాయ విస్తీర్ణాన్ని బట్టి యూరియాను అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏరుకొండ సదానందం, జిల్లా బాధ్యులు సంఘ మహేందర్, పట్టణ అధ్యక్షులు మట్టపల్లి అంజయ్య, ఉపాధ్యక్షులు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో ఇరువురు చిన్నారులకు గాయాలు

పినపాక,ప్రభాత వార్త,జూలై 27.

వీది కుక్కల కాటుకు ఇరువురు పిల్లలకు తీవ్ర గాయాలు అయిన ఘటన మండల పరిధిలోని ఇ బయ్యారం, బోటుగూడెంలో ఆదివారం చోటుచేసుకుంది.వైద్యురాలు దుర్గ భవాని తెలిపిన వివరాల ప్రకారం కేశ్నవి అనే నాలుగు సంవత్సరాల బాలిక,మరో బాలుడు పై వీధి కుక్కలు దాడి చేయగా,వెంటనే గమనించిన తల్లిదండ్రులు పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారన్నారు. స్పందించిన వైద్యులు దుర్గ భవాని,సిబ్బంది ఇద్దరు పిల్లలకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్,టిటి వేయడం జరిగిందన్నారు.మెరుగైన చికిత్స కోసం మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామాలలో ఎక్కడబడితే అక్కడ విధుల వెంబడి కుక్కల బెడద నిత్యం కనబడుతుంది.పిల్లలు మహిళలు వృద్ధులు వీధులలో నడవాలంటే భయపడుతున్నారు.వీధి కుప్పల దాడుల నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు అధికారులను వేడుకుంటున్నారు.సెలవు దినాలలో చిన్నపిల్లలు రోడ్డుపై ఆడుకుంటూ ఉండటంతో వీధి కుక్కలు దాడి చేయడం పట్ల తల్లిదండ్రులు భయబ్రాంతులకు గురవుతున్నారు.

## నర్సంపేట వార్త

## జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అనిల్‌జైహింద్‌ను కలిసిన తిరుపతయ్య

నర్సంపేట, జూలై 27, ప్రభాతవార్త



డిల్లీలోని ఇంద్రభవన్‌లో జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అనిల్‌జైహింద్‌తో తెలంగాణ వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతయ్య కలిసి మాట్లాడారు. తెలంగాణలో గవర్నమెంట్ 42 భాతం బీసీ రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ అదే విధంగా జాతీయ స్థాయిలో ఓబీసీలందరికి విద్య వైద్య ఆరోగ్య విధానాలలో చట్ట సభలలో 42 శాతం రిజర్వేషన్ వర్తించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని జాతీయ స్థాయిలో ఓబీసీలు అంతా సంఘటితంగా ఉద్యమించాలని అనిల్ జయంతితో చర్చించారు.

## ఒకరోజు శాస్త్రవేత్త కార్యక్రమంలో గీతాంజజి డీజీ స్కూల్ విద్యార్థులు

నర్సంపేట, జూలై 27, ప్రభాతవార్త



విద్యార్థులలో శాస్త్ర సంబంధిత అవగాహన పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఒక రోజు శాస్త్రవేత్త కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు జీ.కోమల్‌సాయి, బి.అలోక్‌చంద్ర, వి.విహార్, ఎం.శ్రీరామ్, ఎం.అజితేష్, ఎం.వీక్షిత్, ఎస్.వర్షన్ విద్యార్థులతో పాటు జిడిఎస్ ప్రిన్సిపాల్ లక్నోలోని ప్రముఖ శాస్త్రసంస్థను సందర్శించారు. అక్కడ వారిని శాస్త్రవేత్తలుగా ప్రవర్తించేలా ప్రోత్సహించారు. వారు పరిశోధనా ల్యాబ్లను శాస్త్రీయ పరికరాలను స్వయంగా ఉపయోగించే అవకాశం పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు జ్ఞానవంతులైన శాస్త్రవేత్తలతో ముచ్చటించి ప్రాక్టికల్గా శాస్త్రాన్ని అనుభవించారు. ఈ సందర్భంగా గీతాంజలి స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్‌కు దిశానిర్ధేశకంగా నిలుస్తాయి. వారు శాస్త్రత్మకంగా ఆలోచనలను పెంపొందించుకుంటారు. ఇది వారికి విజ్ఞానపరమైన ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఎంపికైన పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ సంస్థల అనుసంధానంతో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులలో విజ్ఞానపిపాసను రేకెత్తించడమే కాక భవిష్యత్తులో వారు శాస్త్రవేత్తలుగా ఎదగాలన్న ఆశయానికి మార్గం చూపించిందన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, జూలై 27, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామ పరిధిలోని లచ్చినాయక్ తండాకు చెందిన మాలోతు హేమనాయక్ ఆదివారం మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్ మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్, తూటి రమేష్, బోనగిరి సారయ్య, భూక్య సురేష్, బోనగిరి స్వామి, బాదావత్ వీరు, భూక్య రవి, పూల్‌సింగ్, బాలాజీనాయక్ తదితరులు ఉన్నారు.

# నెరవేరిన పేదోడి కల..

**రైతు కుటుంబం నుండి గవర్నమెంట్ ప్లిడర్ గా**
**బాల్యం నుండి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం**
**కాకతీయ యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టా అందుకున్నాడు**
**అంచలంచలుగా ఎదుగుతూ అందరి ప్రశంసలు పొందుతున్న అడ్వకేట్**
**యువతకు ఆదర్శంగా నిలుస్తున్న న్యాయవాది బోట్ల సుధాకర్**

*రేగొండ జూలై 27 ప్రభాత వార్త :*

ఆయన ఒక సాధారణ రైతు కూలీ కుటుంబంలో పుట్టిన వ్యక్తి. విద్యాభ్యాసమంతా ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేశాడు. ఇంటర్, డిగ్రీ, పిజి గవర్నమెంట్ కళాశాలలో చదువుకున్నాడు. ఎంతో కష్టపడి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ ఎంతోమందికి సహాయం చేస్తున్నాడు. ప్రస్తుతం గవర్నమెంట్ ప్లిడర్ గా నియామకమైన రేగొండకు చెందిన బొట్ల సుధాకర్ ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. రేగొండ మండల కేంద్రానికి చెందిన నిరుపేద రైతు కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలు అనుభవించి సంక్షేమ హాస్టల్లో చదువు కొనసాగించి గవర్నమెంట్ ప్లీడర్ గా ఎదిగిన బొట్ల సుధాకర్ ను ఎంతోమంది ప్రశంసిస్తున్నారు. మండల కేంద్రంలోని నిరుపేద రైతు కూలీలైన బొట్ల మరియమ్మ రాజయ్య రెండో కుమారుడు బొట్ల సుధాకర్. ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు రేగొండ మండల కేంద్రంలోని ప్రైమరీ పాఠశాలలో చదువుకున్నాడు. ఐదవ తరగతి, ఆరవ తరగతి ఏడవ తరగతి రంగయ్యపల్లి యుపిఎస్ స్కూల్లో పూర్తి చేశాడు. 9,10 తరగతులను వరంగల్లోని గిర్మాజీపేట లో ఉన్న రుద్రమాంబ హైస్కూల్లో చదువుకున్నాడు. ఇంటర్ సికేఎం కాలేజీ, కాకతీయ యూనివర్సిటీలో డిగ్రీ బి.ఎ, పీజీ ఎంఎ పూర్తి చేశాడు. అంతటితో ఆగకుండా కాకతీయ యూనివర్సిటీలోనే ఎల్ ఎల్ బి , ఎల్ ఎల్ ఎం పూర్తిచేసి 27లో పరకాల సివిల్ కోర్టులో లాయర్ గా ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఎంతోమంది ఫీజు కట్టలేని నిరుపేదల కు కోర్టులో వాదనలు వినిపించి సహాయ సహకారాలు అందించాడు. కాకతీయ యూనివర్సిటీలోనే డాక్టరేట్ పట్టా పొందాడు. ఎలాంటి తప్పు చేయకుండా నేర ఆరోపణ అనుభవిస్తున్న ఎంతోమందికి సహాయం చేసి ఎలాంటి శిక్ష పడకుండా కాపాడాడు. చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలు అనుభవిస్తూ సంక్షేమ హాస్టల్లో చదువుకొని అంచలంచలుగా ఎదిగిన అడ్వకేట్ బొట్ల సుధాకర్ ను ఆయన స్నేహితులు, బంధువులు, తోటి న్యాయవాదులు, రాజకీయ నాయకులు ఎంతోమంది ప్రశంసిస్తున్నారు. మొదటి నుండి క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుతూ, ప్రాక్టీస్ చేస్తూ పలువురి మన్ననలు అందుకున్నాడు. పరకాల సివిల్ కోర్టులో నే కాకుండా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు ఏర్పడినప్పటి నుండి ప్రాక్టీస్ చేస్తున్నాడు. తెలంగాణ ప్రభుత్వం బొట్ల సుధాకర్ ను గుర్తించి ఈనెల 16న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో గవర్నమెంట్ ప్లీడర్ గా నియమిస్తూ జీవో జారీ చేసింది. ఈనెల 25న అడ్వకేట్ సుధాకర్ గవర్నమెంట్ ప్లీడర్ గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన బొట్ల సుధాకర్ ను బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు అభినందించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు ప్రజలు, బిజెపి పార్టీ నాయకులు శాలువలతో సన్మానించి ప్రశంసించారు. నిరుపేదలకు సేవలు అందిస్తాగవర్నమెంట్ ప్లిడర్ బొట్ల సుధాకర్నిరుపేద కుటుంబంలో పుట్టి, ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాను. యువత కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. ప్రతి నిరుపేదకు సేవ చేసేందుకు కృషి చేస్తా. ఈ స్థాయికి చేరడానికి నాకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, నాతోటి న్యాయవాదులకు, బార అసోసియేషన్ నాయకులకు, నా కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.








## గోరి కొత్తపల్లి ఎస్సై దివ్య ను ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

*రేగొండ జూలై 27 ప్రభాతవార్త :*



గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని నూతన పోలీస్ స్టేషన్ లో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై దివ్యను ఆదివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు హమీద్, టౌన్ అధ్యక్షుడు రఘుశాల తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్సై దివ్య ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతలకు అందరూ సహకరించాలని గోరి కొత్తపల్లి మండలాన్ని ఆదర్శంగా ఉండేలా ప్రతి ఒక్కరి సహకారకంగా ఉండాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దండెబోయిన సంతోష్, గండ్ర యువసేన నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నిమ్మల శంకర్, గండ్ర యువసేన మండల అధ్యక్షుడు సుధనబోయిన సుమన్, మండల యూత్ ఉపాధ్యక్షుడు మహేష్, పేర్వాల వెంకటేష్, ఉడుత కుమార్, వనం శ్రీనివాస్, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మొక్కలు పీకారని ఫిర్యాదు

*రేగొండ జూలై 27 ప్రభాతవార్త :*



తన భూమిలో ఉన్న అయిల్ పామ్ మొక్కలు పికేసారని రైతూ ఫిర్యాదు చేసిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. రైతు భాస్కర్ల రాజు ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రేగొండ శివారులోని తనకు మూడు ఎకరాల ఆయిల్ పామ్ ఉంది. కాగా శనివారం అన్నారపు మల్లారెడ్డి, పోలాడి దేవేందర్ రెడ్డి, లావణ్య అనే వ్యక్తులు నేను లేని సమయంలో 35మొక్కలు పికేయడం జరిగింది. కావున నా మొక్కలు పీకేసి నష్టం చేసిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రైతు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి నిందితుల పై చర్యలు తీసుకుంటామని ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

## సింగరేణి ఈడి ని కలసిన జీఎం

*భూపాలపల్లి, జూలై 27, ప్రభాతవార్త*



ఈ.డి కోల్ మూమెంట్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సింగరేణి సంస్థ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా భూపాలపల్లి ఏరియాకు విచ్చేసిన బి వెంకన్న జాదవ్ ఐ. ఆర్. టి. ఎస్ కాకతీయ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసిన శాలువా కప్పి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపిన ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఈ.డికి జిఎం వివిధ గనులు విభాగాలకు సంబంధించిన వివరాలు అలాగే బొగ్గు ఉత్పత్తి రవాణా సంబంధించిన వివరాలు తెలియజేశారు. మరియు ఉప్పల్ కి భూపాల్ పల్లి నుంచి బొగ్గు రవాణా ఎలా అవుతుందో, ఉప్పల్ రైల్వే లైన్ లో కొన్ని సమస్యలు ఉన్నాయని ఆయన ఈడి గారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, కేటీకే ఓ సి !!2 పి ఓ శ్యాంసుందర్, వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి రవీందర్ ఏజీఎం ఐ ఈ డి. జోతి, డీజిఎం ఫైనాన్స్ రాజేశ్వర్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, కెటికె ఓసి టు మేనేజర్ రమాకాంత్, సెక్యూరిటీ అధికారి మురళీమోహన్, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## న్యాయవాది సుధాకర్ ను సన్మానించిన బిజెపి నాయకులు

*రేగొండ జూలై 17 ప్రభాతవార్త :*

మండల కేంద్రానికి చెందిన న్యాయవాది బొట్ల సుధాకర్ ఇటి వాళ్ళ జిల్లా కోర్టులో గవర్నమెంట్ ఫీడర్ గా నియమితులైన సందర్భంగా బిజెపి నాయకులు ఆయనను సన్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని న్యాయవాది సుధాకర్ స్వగృహంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి చదివి, ఈరోజు ఈ స్థాయికి చేరుకున్నారంటే చాలా సంతోషకరమైన విషయం అని, ఈనాటి యువత కు మార్గదర్శకులని, దళిత జాతి గర్వపడే విధంగా ఉన్నతమైన స్థాయికి చేరుకున్నాడని అన్నారు. ఇలాంటి బాధ్యతలు మరెన్నో చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పెండ్యాల రాజు, మండల బిజెపి నాయకులు ముష్క నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్, బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎర్రబాటి శివకృష్ణ, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు కూరాకుల మల్లయ్య, భూత్ అధ్యక్షులు చల్లవిక్రం, బీజేవైఎం జిల్లా నాయకులు కొడగాని రాకేష్, నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయత సేవా సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

*భూపాలపల్లి, జూలై 27, ప్రభాతవార్త*



ఆత్మీయత సేవా సొసైటి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో " రక్తదాన శిబిరం" ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరం ని ఆసుపత్రి రెసిడెన్సీ మెడికల్ ఆఫీసర్ ప్రారంభించినాడు. ఈ రక్తదాన శిబిరం కి 55 మంది దాతలు స్వయంగా వచ్చి రక్తదానం చేయడం జరిగినది. ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యాన మహేందర్ దాతలందరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసినారు. ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యాన మహేందర్ రక్తదాన శిబిరం పెట్టి 55 యూనిట్లు రక్తం దానం చేయించినందుకు ప్రశంస పత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యాన మహేందర్ , ప్రధానకార్యదర్శి క్రాంతికుమార్ , ఉపాధ్యక్షులు పఠాన్ షాకీర్, పైండ్ల తిరుపతి , కోశాధికారి బండి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పాదం కుమారస్వామి , మురుకుంట్ల రమేష్ , కార్యనిర్వాహక సభ్యులు కర్రే శ్రీనివాస్ , మహేష్ ఆసుపత్రి ఆర్ ఎం ఓ, ఆసుపత్రి రక్త నిది ఇంచార్జి శ్రీకాంత్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# తండా పంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేయాలి

*మహబూబాబాద్ టౌన్,జూలై27,ప్రభాతవార్త:*

తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఎల్ హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 31న హైద్రాబాద్‌లో జరిగే ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్రస్థాయి జనరల్‌బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో ఎస్టీ జనాభాను బహిర్గతం చేయాలన్నారు. లంబాడిలు సాగుచేస్తున్న లావని,సీలింగ్,పోడు భూములకు శాశ్వతంగా



పూర్తి హక్కులతో అసెంబ్లీలో చట్టంచేసి పట్టాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని 5వ షెడ్యూల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100రిజర్వేషన్‌లను అమలు చేయాలన్నారు. ఎస్సీ,ఎస్టి టీ ఫ్రైడ్ ఇండస్ట్రియల్ అండ్ కామర్స్ అనే పథకం ద్వారా నిలిచిపోయిన వాహనాల సబ్సిడిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఎస్టీల రిజర్వేషన్‌ను పెరిగిన జనాభాకు అనుగుణంగా 14శాతానికి పెంచాలన్నారు. లంబాడి గోర్ బోలి బాషను అధికారికంగా గుర్తించి కేంద్రప్రభుత్వం 8వ షెడ్యూల్‌లో చేర్చాలని తదితర డిమాండ్‌ల సాధనకై నిరంతరం పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్, బాలాజినాయక్, హతిరాం, లాల్‌సింగ్, చక్రవర్తి, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజి సేవాసమితి ఆధ్వర్యంలో కలాం వర్ధంతి

*మహబూబాబాద్ టౌన్,జూలై27,ప్రభాతవార్త:*



భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం 10వ వర్ధంతి సందర్భంగా ఆదివారం నేతాజి సేవా సమితి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతాజి సేవాసమితి వ్యవస్థాపకులు కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ గర్వించే గొప్ప శాస్త్రవేత్త, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఇస్రోలో ఎస్ఎల్‌వి-3 రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపిన ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా భారత అంతరిక్ష రంగానికి నూతన ఉత్తేజాన్ని తీసుకొచ్చారన్నారు. కలాం రాష్ట్రపతిగా ఉన్న సమయంలో విద్యార్థులను, శాస్త్రవేత్తలను, సామాన్యప్రజలను ప్రత్యక్షంగా కలుసుకునే అవకాశాలను సృష్టించుకున్నాడన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన సాధారణ బాలుడు పట్టుదల, విద్య, శ్రమతో భారతదేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి స్థాయికి చేరగలడని డాక్టర్ ఏపిజే అబ్దుల్‌కలాం తన జీవితంతో ఋజువుచేశారన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, వివేక్, గంగాధర్, మైస రోహిత్, లక్ష్మినారాయణ, రామకృష్ణ, శోభన్‌బాబు, వెంకన్న, వీరన్న, రఘు, సర్వర్, మాజీ సైనికులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో గిరిజన ఆదివాసి శిక్షణ తరగతులు

**-గుగులోతు వెంకట్‌నాయక్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై27,ప్రభాతవార్త:*



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కామారెడ్డిలో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో ఈ నెల 29,30,31తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని టీపీసీసీ కాంగ్రెస్ రాష్ట్ర ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గిరిజన ఆదివాసి శిక్షణ తరగతులకు సెలక్షన్ అయిన వారు మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులకు హాజరుకావాలని కోరారు. ఈ శిక్షణ తరగతులకు తెలంగాణ పిసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఇంచార్జ్ మంత్రి సీతక్క, ఆలిండియా కాంగ్రెస్ ఆదివాసి అధ్యక్షులు, గిరిజన ఆదివాసి ఎమ్మెల్యేలు, ఎంపిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆదివాసీలకు గత ప్రభుత్వంలో ఆదివాసీలపై జరిగిన నష్టంతో పాటు నేటి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెన్షన్

*గార్ల,జూలై27,ప్రభాతవార్త:*

మండలంలోని ముల్కనూరు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ధరావత్ నరేష్ తనపై క్రి మినల్ కేసు ఉన్న విషయాన్ని దాచిపెట్టి ప్రభుత్వ ఉద్యోగం పొందడంతో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ ఆదేశాల మేరకు మండల ఎంఈవో మంకిడి వీరభద్రరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు నరేష్‌ను సస్పెండ్ చేశారు.

## స్పీడ్ బ్రేకర్లుగా వ్యవహరిస్తున్న గోసంతతిపై చర్యలు తీసుకోండి

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :*

వయస్సు మళ్లిన వాహనదారులపైన, నోపార్కింగ్ పేరుతో మరికొన్ని వాహనాలకు నిత్యం జరిమానాలు వేస్తూ ట్రాఫిక్ నిబంధనల పేరుతో పట్టణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న పోలీస్‌శాఖ రహదారులపై స్పీడుబ్రేకర్లుగా వ్యవహరిస్తూ అడ్డదిడ్డంగా వాహన చోదకులకు ఇబ్బందులు కల్గిస్తున్న పశువుల మందలపై చర్యలు చేపట్టకపోవడంపై మణుగూరు పట్టణ ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన మూడేళ్లుగా పశువుల సంతతి భారీగా పెరిగి రోడ్లపైనే సేదతీరడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకొని వాహనదారులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. వీటితో పాటు రోడ్డుపై నిలబడి ఉన్నవారిపై పశువులు చేస్తున్న దాడుల మూలంగా ఆస్పత్రులపాలైన ప్రజల సంఖ్య కూడా రోజు రోజుకు పెరుగుతుంది. ప్రధానంగా గోవుల పూజ పేరుతో అత్యంత ప్రేమ వొలకబోస్తూ రోజుకోరకం నైవేద్యం పేరుతో మార్వాడీ సేట్లు తమ షాపుల ముందే గోసంతతి కడుపు నింపడంతో షాపులముందు తినడం రోడ్లపై పడుకోవడం సర్వసాదారణమవడంతో సాదారణ వేగంతో వెళ్లే వాహనదారులు కూడా వాటిని తప్పిచబోయి ప్రాణాలను అరచేత పట్టుకొని ప్రయాణం చేయాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటీవల కాలంలో పశువల సంతతి మూలంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకోగా వాటి నియంత్రణ దిశగా ప్రభుత్వశాఖల్లోని ఏఒక్కరు ప్రయత్నించకపోవడంతో రోజురోజుకు ఈ ప్రమాదాలకు పలువురు బలైపోతున్నారు. మున్సిపాలిటీలు, పంచాయతీల పరిధిలో గతంలో బందెలదొడ్ల నిర్వహణ జరిగేది పంట పొలాల్లోకి అక్రమంగా ప్రవేశించి పంటలను నాశనం చేసే పశువులను రైతులు బందెలకు తరలించేవారు ఈ ప్రక్రియ గత కొంతకాలంగా పూర్తిగా నిలిచిపోయింది. పంటల సంరక్షణ కోసం రైతులు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్న నేపథ్యంలో బందెల అవసరం దాదాపు లేనట్లుగా భావించి వాటిని నిర్వహణ నిలిపివేశారు. ప్రస్తుతం రోడ్లపైకెక్కిన పశువులను నియంత్రించేందుకు బందెలదొడ్ల నిర్వాహణే శరణ్యంగా ప్రజలు భావిస్తున్నారు. సాదారణంగా పశువులకు యజమానులు ఉండడం అనేది పరిపాటి ప్రస్తుతం మణుగూరు రోడ్లపై సంచరిస్తున్న పశువులకు కూడా వాటి యజమానులు ఉన్నారు. ఎవరికివారే వాటి సంతతి పెంపుపై ఆరాతీసుకుంటున్నారే తప్ప వాటిని వారి వారి ఇండ్లకు తీసుకెళ్లే ప్రయత్నాలేమీ చేయడం లేదు. నచ్చినప్పుడు నచ్చిన సంతతిని పట్టుకెళ్లి అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. పశువుల యజమానులను గుర్తించి నోటీసులు ఇవ్వాల్సి న అధికారులెవ్వరూ ఆదిశగా ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వం సహకరిస్తే స్వచ్ఛందంగా వాటిని బందెలకు తరలించడానికి తమవంతు కృషిచేస్తామని తదుపరిచర్యలు తీసుకునేందుకు అధికారులకు అవకాశం ఉంటుందని స్థానిక యువత ముందుకు వస్తుంది. బందెల నియమాల ప్రకారం నిర్ధిష్టవ్యవధిలో సంబంధిత పశువుల యజమానులు తమ పశువులను గుర్తించి మున్సి పల్, పంచాయతీ నిర్వాహకులు విధించే జరిమానా చెల్లించి వాటిని తమ ఇండ్లకు తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. ఈ విధంగా నైనా ప్రతి పశువుకు సంబంధించిన యజమానిని పూర్తిస్థాయిలో గుర్తించే అవకాశముందని తద్వారా సంబంధిత యజమానికి పోలీస్, రెవెన్యూ, మున్సి పల్, పంచాయతీ అధికారులు తగురీతిలో కౌన్సి లింగ్ ఇవ్వడంద్వారా తిరిగి అవి రోడ్లపై తిరుగాడకుండా కట్టడిచేసే అవకాశముందని పలువురు భావిస్తున్నారు. ఓ ప్రత్యేక నియమావళి రూపొందించి సంబంధిత యజమానులకు పశువులను అప్పగించడంతో పాటు ఉల్లంఘన జరిగితే కఠినచర్యలు తీసుకునే విధంగా వారి వద్ద నుంచి ఒప్పంద పత్రాలు కూడా తీసుకునే అవకాశం లేకపోలేదని స్థానికులు భావిస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ పెరిగిన పశువుల రద్ధీ దృష్ట్యా పట్టణంలో జరుగుతున్న ప్రమాదాల నివారణకు ఓమార్గం దొరికేలా అధికారులు చొరవచూపాలని స్థానికులు కోరుతున్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్రశాంతంగా ముగిసిన సర్వేయర్,గ్రామపాలన పరీక్షలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై27,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఆదివారం నిర్వహించిన లైసెన్స్‌డ్ సర్వేయర్, గ్రామ పాలన అధికారుల పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన లైసెన్స్‌డ్ సర్వేయర్ పరీక్షలలో 181మంది అభ్యర్థులకు గాను 139మంది హాజరు కాగా 42మంది గైర్హాజరైయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల పరీక్షకు 56మందికి గాను 48మంది హాజరుకాగా 8మంది అభ్యర్థులు గైర్హాజరైయ్యారు. పరీక్ష కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు రెవిన్యూ కలెక్టర్ అనిల్‌కుమార్‌లు పరీక్ష సరళిని పరిశీలించారు.

## రైతులకు యూరియా అందజేయాలి

*మహబూబాబాద్ టౌన్,జూలై27,ప్రభాతవార్త:*



ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతులకు యూరియా కొరత తీవ్రంగా ఉందని వెంటనే రైతులకు యూరియా అందజేయాలని ఏఐకెఎంఎస్ అధ్యక్ష,కార్యదర్శులు సనప పొమ్మన్న, బండపల్లి వెంకటేశ్వర్లులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని, అధిక ధరలకు విత్తనాలను కొనుగోలు చేయడం, కూలీల రేట్లతో పాటు ట్రాక్టర్లద్వారా పొలం దున్నడం ఇన్ని ఇబ్బందుల్లో తీరా నాటు వేశాక యూరియా దొరుకకపోవడంతో రైతు పరిస్థితి ముందు నొయ్యి వెనుక గొయ్యిలా తయారైందన్నారు. ప్రభుత్వం మూందుచూపుతో యూరియాను అందుబాటులోకి తీసుకొస్తే రైతులకు ఈ దుస్థితి పట్టేది కాదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సత్వరమే రైతులకు యూరియా అందజేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు ఎం.డి షర్పుద్దిన్, నర్సిరెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక భరోసా

*గార్ల,జూలై27,ప్రభాతవార్త:*

మండలంలోని సీతంపేట గ్రామంలో ఆటోడ్రైవర్ తాటి వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అతనికి గర్భవతిగా ఉన్న భార్య, 14నెలల పసిబాలుడు ఉన్నారు. అతని స్నేహితులు 2006-07పదొవ తరగతికి చెందిన స్నేహితులు, సీతంపేట గ్రామస్థులు రూ.63,500/-జమ చేసి అందులో 13,500 లను దశదిన కర్మలకు అందజేసి రూ.50వేలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆదివారం వారి కుటుంబ సభ్యులకు సంబందిత బాండ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరన్న, ఇందిర, నరేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# గంజాయి,డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

## ...గట్టుప్పల్ చేరిన డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర

*గట్టుప్పల్,27జూలై,ప్రభాతవార్త:*

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తు్న యువచైతన్య సైకిల్ యాత్ర నకిరేకల్ నుండిప్రారంభమై నాలుగవరోజు ఆదివారం గట్టుప్పల్ మండలం చేరుకుంది.యువతను గంజాయి,డ్రగ్స్ ,ఆన్‌లైన్ బెట్టింగ్,లోన్ యాప్‌ల బానిసత్వంనుండి రక్షించడమే లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో వారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటుచేసిన సభలో పలువురు నాయకులు,పోలీస్ అధికారులు పాల్గొని యువతకు సందేశాన్ని అందించారు.డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలవల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని,ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో లక్షలాది కుటుంబాలు అప్పులపాలై ఆత్మహత్మలకు పాల్పడుతున్నారని,యువత వీటినుంచి దూరంగా



ఉండాలని కోరారు.ప్రభుత్వం వీటిపై కఠిన చర్యలు తీసుకోవలన్నారు.యువత క్రీడలపై దృష్టి సారించాలన్నారు.ఏఎస్ఐ రుద్రారపు అంజయ్య మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్ వినియోగిస్తున్న,రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామని,తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ చేయాలని, ఎవరు చట్టవిరుద్ధంగా ప్రవర్తించినా శిక్ష తప్పదన్నారు.యువతను "రక్షించండి-దేశాన్ని ముందుకు నడిపించండి" అనే ఈ యాత్ర సందేశంతో డివైఎఫ్ఐ చేపట్టి యువతను ఉత్తమ మార్గంలో నడిపించేవిదంగా ఉందని,జీవితం బాధ్యత,భవిష్యత్తు కావాలని అన్నారు.

డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి అధ్యక్షతవహించిన ఈ సభలో పుల్లెం శ్రీకర్,వడ్డగాని మహేష్,గుండాల నరేష్,రాజేష్,చంద్రశేఖర్,గోపి,మండల అధ్యక్షుడు టేకుమట్ల కృష్ణ,ఉపాధ్యక్షుడు రావుల వెంకన్న,సహాయ కార్యదర్శి పరసగోని నితిన్,వృకాస కర్నాటి సుధాకర్,చేనేత సంఘం నాయకులు కర్నాటి వెంకటేష్,కర్నాటి యాదయ్య,గీత సంఘం అధ్యక్షుడు పెద్దగా నరసింహ,రైతు సంఘం అధ్యక్షుడు బుచ్చిరెడ్డి,గోలి భిక్షం, యువతి యువకులు,సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత



*చండూరు,27జూలై,ప్రభాతవార్త:*

గత వారంరోజులుగా కురుస్తున్న వర్షాలకు చండూరు మున్సిపల్‌లోగల 3వ వార్డు లక్కినేని గూడెంలో డ్రైనేజీ,మంచినీటి ట్యాంకులవద్ద మురుగునీరుచేరి దుర్వాసన,దోమలు వ్యాపిస్తున్న కారణంగా ఆదివారం బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి పరిసరాలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలో అన్ని వార్డులలో అదికారులు తక్షణమే స్పందించి బ్లీచింగ్ చేసి,దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.మున్సిపల్ కమీషనర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్,మండల బిజెపి అధ్యక్షుడు ముదిగొండ ఆంజేయులు,మన్సిపల్ ప్రధానకార్యదర్శి భూతరాజు స్వామి,కిసాన్‌మోర్చా జిల్లా నాయకులు సామ వెంకట్‌రెడ్డి,కారింగు శంకరయ్య,బూత్ అధ్యక్షులు కారింగు రాజు,నాయకులు చౌప్పరి సత్తయ్య,పిట్ట ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దాసరి శ్రీనుకి మహేష్ నివాళి

*చండూరు రూరల్,27జూలై,ప్రభాతవార్త:*

చండూరు మండలంలోగల తుమ్మలపల్లి గ్రామంలో కళాకారుడు దాసరి శ్రీను సంతాపసభ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సభలో ముఖ్యఅతిథిగా సింగర్ మనసుపాట మహేష్ పాల్గొని శ్రీను చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాసరి శ్రీను అకాల మరణం కళారంగానికి తీరని లోటని,ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని అన్నారు.ప్రతిభావంతుడైన కళాకారుడిని కోల్పోవడం విషాధమని,ప్రతి కళామిత్రునికి బాధాకరమన్నారు. ఈ సంతాపసభలో సలవోజు రామలింగాచారి,భిక్షపతి, వెంకటయ్య, నగేష్,ప్రకాష్‌లతోపాటు సహకార కళాకారులు, అభిమానులు,గ్రామస్తులు పెద్దఎత్తున హాజరయ్యారు.



## సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి: ఎస్ఐ

*గట్టుప్పల్,27జూలై,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండలంలో సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ సంజీవరెడ్డ అన్నారు.సైబర్ మోసాలు జరిగినప్పుడు భయపడాల్సిన అవసరంలేదని,వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సైబర్‌నేరాలపట్ల అప్రమత్తతో తెలిపారు. బాధితులు 1930కి సమాచారం ఇచ్చినట్లయితే వారి ఖాతాలనుండి మోసపోయిన డబ్బును స్తంభింపజేసి తిరిగి పొందే అవకాశం ఉంటుందని వివరించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైబర్ నేరాల నివారణకు కఠిన చట్టాలు తీసుకువచ్చాయని,నేరస్తులను శిక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటోందని అన్నారు.ఈ నేపథ్యంలో సైబర్ నేరాలు జరిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సందీప్ కుటుంబానికి అండగా నాయకులు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 27*

నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన మేదరి సందీప్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిరు. ఆదివారం స్థానిక నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి 10000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఆర్థిక సహాయం అందించి వారిలో నార్కట్ పల్లి స్థానిక నాయకులు మెడబోయిన శ్రీనివాస్ యాదవ్ (బొంబాయి), బాణాల భాస్కర్ రెడ్డి, పుల్లెంల మహేష్ గౌడ్ ,జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, మేరెడ్డి శంకర్ రెడ్డి, వడ్డేగోని రామలింగం, అలుగుబెల్లి నర్సిరెడ్డి, కొప్పు ప్రవీణ్ ,అంజన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*కూసుమంచి, (ప్రభాతవార్త) :*

వర్షాలు విపరీతంగా కురుస్తున్న నేపథ్యంలో సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జడ్పీ సీఈవో దీక్షా రైనా అన్నారు. పాలేరు, నాయకన్ గూడెం, జీళ్లచెరువు, మల్లేపల్లి గ్రామాల్లో ఆమె పర్యటించి ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులు ప్రజలకి ప్రబలకుండా గ్రామాల్లో డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.



## ఘనంగా బీరప్పగుడికి శంకుస్థాపన

*గట్టుప్పల్,27జూలై,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో కురుమల ఆరాధ్యదైవం బీరప్పస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఆదివారం కురుమ సంఘం సభ్యులు గ్రామస్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు.పురోహితుడు వెంకటరమణ శాస్త్రి వేద మంత్రోచ్ఛరణలతో శంకుస్థాపన నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ ఆలయ నిర్మాణం గ్రామ సమైక్యతకు,కుల గౌరవానికి,భక్తి భావనలకు నిలువెత్త నిదర్శనమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.ఆలయాన్ని నిర్మించుకోవడానికి సంకల్పించుకుని ప్రారంభించుకోవడం గర్వకారణమని,భవిష్యత్తు తరాలకు ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారి గ్రామంలో శాంతి,ఐక్యతను పెంపొందించనున్నట్లు గ్రామస్తులు అన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ పెద్ద బాలెం లింగయ్య,సెళోజి,రావుల ఐలయ్య,మాజీ సర్పంచ్ దెండె బీరప్ప,మాజీ ఎంపిటిసి కంనె దుర్గయ్య,రావుల యాదగిరి,వల్లూరి కృష్ణ,రావుల పర్వతాలు,రావుల ఎల్లప్ప,రావుల రమేష్,బాలెం మహేష్,బాలెం శ్రీను,మాలిగే పుల్లయ్య,కందాల ముత్యాలు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లక్ష్మణ్‌కు ఘన స్వాగతం

*కొండమల్లేపల్లి,27జూలై,ప్రభాతవార్త:*

దేవరకొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి హైద్రాబాద్‌నుండి దేవరకొండకు వెళుతున్న నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ మంత్రి,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ



కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,కోట్ల జగదీశ్ పటేల్, మైనార్టీ నాయకులు మౌలానా నజీర్,మాజీ ఎంపిటిసి జగన్, లాలునాయక్, మాజీ సర్పంచ్‌లు గడ్డం శ్రీరాములు, రవినాయక్,బొడిగె శంకర్ నాయక్,అందుగుల లింగయ్య, ఇస్లావత్ సురేష్,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్

*రాయపర్తి ప్రభాతవార్త జూలై 27*

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు అర్హులైన పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా.. ఈరోజు రాయపర్తి పట్టణానికి చెందిన మచ్చ స్వరూప, మల్యాల శోభారాణి, ఎనగందుల కవిత, జంపాల లక్ష్మి ్మ, సరికినేని నర్సమ్మ లకు మంజూరైన ప్రజాపాలన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో లబ్ధిదారులు, స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్న పిఎసిస్ డైరెక్టర్ కుంట రమేష్ ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ మాట్లాడుతూ, అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని లబ్ధిదారుల వద్ద ఎలాంటి వసూళ్లకు పాల్పడిన మా దృష్టికి వస్తే ఎమ్మెల్యే గారికి తెలియజేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు., ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరగకుండా ప్రభుత్వం పని చేస్తుందన్నారు, ఇందిరమ్మ కాంగ్రెస్ పేదల సొంతింటి కలలు నిజం చేస్తుందని, అర్హులు ఎవరైనా ఇండ్ల మంజూరు కాకపోతే ఆందోళన చెందవలసిన అవసరం లేదని అర్హులందరికీ ప్రభుత్వం తప్పక ఇండ్లు మంజూరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని గారు ఎంతో కృషి



చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు చారిత్రాత్మకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి !! ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మచ్చ నిలయ్య, ఆకుల సురేందర్రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మాజీ రాయపర్తి పట్టణ ఉప సర్పంచ్ ఎండి మహిమూద్, గారే బిక్షపతి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి నయీమ్, మండల నాయకురాలు కాంచనపల్లి వనజరాణి, ఎండి ఉస్మాన్, మల్యాల నరసింహమూర్తి, ఉబ్బని అశోక్, కసరబోయిన సాయిలు, శ్రీనివాస్, ముద్రబోయిన వెంకన్న, రాయపర్తి పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, గుండమాల వెంకన్న సరికినేని సోమన్న మరియు లబ్ధిదారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్ తో జూనియర్ లైన్మెన్ కు తీవ్ర గాయాలు

*కొత్తగూడ ఆగస్టు 27 ప్రభాత వార్త*



విద్యుత్ షాక్ తో జూనియర్ లైన్మెన్ మహేష్ కు తీవ్ర గాయాలైన సంఘటన కుందనపల్లిలో ఆది వారం చోటుచేసుకుంది. గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఓటాయి గ్రామంలో లింగాల మహేష్ విద్యుత్ జూనియర్ లైన్మెన్ గా పని చేస్తున్నాడు. కుందన పెల్లిలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగడం తో విద్యుత్ స్తంభం పైకి ఎక్కి సరి చేస్తుండగా కరెంట్ షాక్ తగిలి కిందపడడంతో తీవ్ర గాయాలు కావడంతో అతన్ని వరంగల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## వాగులో పడి రైతు మృతి

*గూడూరు, జూలై 27, ప్రభాతవార్త*

మండలంలోని కోబల్‌తండాకు చెందిన బానోతు బాలు(50) అనే రైతు ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు. రోజులాగే శనివారం మధ్యాహ్నం తమ చేను వద్దకు వెళ్లిన బాలు సాయంత్రం చీకటిపడే వేళ వరకు కూడా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆయన కోసం వెతికారు. చేనుకు వెళ్లే మార్గంలో ఉన్న రాళ్లవాగులో ఆయన మృతదేహాన్ని గుర్తించారు. వాగు దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందినట్లు గుర్తించారు. కుటుంబ సభ్యులు, తండావాసులు బాలు మృతదేహాన్ని వాగులో నుండి బయటకు తీసారు. మృతుడు బాలు భార్య బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా మృతుడు బానోతు బాలు బిఆర్ఎస్‌పార్టీ గ్రామశాఖ కార్యదర్శి కూడా కావడంతో ఆ పార్టీ శ్రేణులు గూడూరులోని పోస్టుమార్టం వద్దకు చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహంతో పట్టణంలో నిర్వహించిన ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మాజీ



జెడ్పీటీసి కాసిం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వవేం వెంకటకృష్ణారెడ్డిలతో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు. డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ఆధ్వర్యంలో కూడా కాంగ్రెస్‌పార్టీ నాయకులు పలువురు కోబల్‌తండాకు వెళ్లి బాలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాలు మృతితో కోబల్‌తండాలో విశాదం అలుముకుంది.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థికసాయం

*కేసముద్రం, జూలై 27, ప్రభాతవార్త*



మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బండారు శ్రీనివాస్ అనారోగ్యంతో భాధపడుతూ చికిత్స పొందుతుండగా బండారు బ్రదర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయమందించారు. ఈమేరకు శ్రీనివాస్‌ను ఆదివారం అసోసియేషన్ ప్రతినిధులు పరామర్శించగా సంస్థ అధ్యక్షుడు బండారు శివశంకర్ చేతుల మీదుగా రూ.13వేలు ఆర్థికసాయంగా అందజేసారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బండారు నరేందర్, బండారు వెంకటేశ్వర్లు, రమేష్, సతీష్, వెంకన్న, బుచ్చిరాములు, బ్రహ్మం, అనిల్, సారంగపాణి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో కలాం వర్ధంతి

*గూడూరు, జూలై 27, ప్రభాతవార్త*



భారత మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం 10వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మేధావిగా, సైంటిస్టుగా, రాష్ట్రపతిగా ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు బ్రెడ్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఎండి కాసిం, కమిటీ ప్రతినిధులు పెనక ప్రభాకర్, బానోతు లక్ష్మణ్, బత్తుల శ్రీనివాస్‌లతో పాటు ముక్తవరం సత్యనారాయణ, కన్న వెంకటేశ్వర్లు, భూపతి శ్రీనివాస్, మండల వెంకటేశ్వర్లు, ముయ్యబోయిన వెంకన్న, ఊకె లక్ష్మయ్య, గజ్జి మల్లయ్య, బట్టు సారయ్య, బీరం వెంకట్‌రెడ్డి, బెజ్జం రమేష్, జన్ను సారయ్య పాల్గొన్నారు.

## సోమవారం నిర్వహించనున్న గ్రీవెన్స్ డే రద్దు

*నల్లగొండ ప్రభాతవార్త జూలై 27 :*

ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవేన్స్ డే కార్యక్రమానికి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అందుబాటులో ఉండకపోవడం కారణంగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

## మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసిన పీఆర్టీయు నేతలు

*నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 26:*



నల్గొండ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని పి ఆర్ టి యు యూనియన్ నేతలు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా అధ్యకునిగా ఎన్నికైన కాలం నారాయణ రెడ్డి గుత్తా సుఖేందర్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైనా ప్రెసిడెంట్ , తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని , బావిభారత పౌరులుగా విద్యార్థులను తయారు చేయాలని గుత్తా సుఖేందర్ రెడ్డి వారికి సూచించారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*పెద్దవూర: జూలై 26 ప్రభాతవార్త*

మండలంలోని ముసలమ్మ చెట్టు సమీపంలో లారీ ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది ఎస్ఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం హాలియా కు చెందిన నర్మేట మధుసూదన్ రెడ్డి సన్నాఫ్ అంతిరెడ్డి వయసు: 55 సంవత్సరాలు అను అతను తన యొక్క మోటార్ సైకిల్ తిశి24ఠీ7859 గల దానిపై పెద్దవూర నుండి హాలియా వైపు వెళ్తుండగా ముసలమ్మ చెట్టు గ్రామ శివారులోకి వెళ్ళగా అదే సమయంలో హాలియా వైపు నుండి పెద్దవూర వైపు వస్తున్న ఒక సిమెంట్ లారీ నెంబర్ తిశి16గిబీ8265 గలది వేగంగా వచ్చి సదరు మధుసూదన్ రెడ్డి యొక్క మోటార్ సైకిల్ ఢీకొట్టడం జరిగింది. ఇట్టి ప్రమాదంలో మధుసూదన్ రెడ్డి తలకు తీవ్ర గాయాలైనాయి. అతన్ని చికిత్స కోసం నాగార్జునసాగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినాడు.. మృతుని భార్య నేర్మేటి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు, మృతునికి ఒక కుమారుడు మరియు కూతురు సంతానం ఉన్నట్లు తెలిపారు

## 10న కేసముద్రంలో బోనాల పండుగ

*కేసముద్రం, జూలై 27, ప్రభాతవార్త*

వచ్చే నెల 10న కేసముద్రం స్టేషన్ పరిధిలో బోనాల పండుగ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు బొడ్రాయి, ముత్యాలమ్మగుడి ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు జాటోతు హరీష్‌నాయక్ తెలిపారు. కేసముద్రంలోని లక్ష్మీసాయి గార్డెన్‌లో ఆదివారం మాజీ సర్పంచ్‌లు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలతో నిర్వహించిన సమావేశంలో బోనాల పండుగ నిర్వహణ తేదీపై చర్చించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించే ఆనవాయితిలో భాగంగా ఈ సంవత్సరం కూడా పండితుల సూచన మేరకు ఆగస్టు 10న బోనాల ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు హరీష్‌నాయక్ ప్రకటించారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*కేసముద్రం, జూలై 27, ప్రభాతవార్త*

మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి సంజీవరెడ్డి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట ఎర్రంశెట్టి అశోక్, మునికుంట్ల కన్నయ్య, సూరయ్య, రాకేష్, శ్రీనివాస్, కరుణాకర్, మహేష్ పాల్గొన్నారు.



# అభివృద్ధి దిశగ మేడారం

**ఒకొక్కటిగా అభివృద్ధిపనులు**

**వేలాదిమందికి పెట్రోల్ కొరత తీరింది,**

**సారలమ్మ పూజారి కాకసారయ్యకు**

**రుణపడి ఉంటారు**

**పెట్రోల్ కోసం ఇన్నాళ్లు ఇబ్బంది పడేది**

**మంత్రి సీతక్క**

మేడారం ప్రభాతవార్త (జూలై 27)





మేడారం అంటేనె దేశవ్యాప్తంగా సమ్మక్క సారలమ్మ జాతరని ఒకొక్కటిగా అభివృద్ది చెందాలని అందరుకోరుకోవాలి. శిశు సంక్షేమం పంచాయతీ రాజ్ శాఖల మంత్రి సీతక్క అన్నారు. మేడారాన్ని ఆదివారం సందర్శించారు ఊరట్టం క్రాస్ రోడ్డులో సారలమ్మపూజారి కాకసారయ్య కొత్తగ పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారు. ఈబంకును మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మేడారం పుణ్యక్షేత్రం ఆసియా ఖండంలోనే ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిందన్నారు. ఒకొక్కటిగా పనులు అభివృద్ధిలోకి రావాలని సూచించారు. మహజాతరకె కాకుండా మినిజాతరకు మామూలు రోజుల్లో ప్రతీరోజు వందలాది మంది భక్తులు తెలంగాణా జిల్లాల వ్యాప్తంగా కాకుండా పొరుగురాష్ట్రాల నుంచి వాహనాలలో వస్తున్నారు. పెట్రోల్ కొరత ఏర్పడితె వస్రనా జంగాలపెల్లినొ ఇబ్బందులు పడుతువెల్లేవాళ్లు, కాకసారయ్య మేడారం సమీపంలో ఊరట్టం క్రాస్ లొ పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం అందరి అదృష్టంగా బావించాలన్నారు. బంకు ఏర్పాటుతొ పెట్రోల్ కొరత లేకుండా పోయిందన్నారు ఎల్లకాలం అందుబాటులొ ఉంటుందని తెలిపారు. ఒక్కొక్కటిగా పనులు మేడారం అభివృద్ది దిశగా పయనిస్తుందన్నారు .ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ రేగకళ్యాణి, గ్రంథాలయ చైర్మెన్, బానోత్ రవిచందర్ నాయక్ ,జిల్లా అద్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపెల్లి రాజెందర్, మండలకాంగ్రేసు అధ్యక్షులు బొల్లుదేవెందర్ ముదిరాజ్, సాకారసంఘం చైర్మెన్ పులిసంపత్ గౌడ్, సినియర్ నేతబొల్లురమేష్ కుమార్, గౌరవమండల అద్యక్షులు జాలపు అనంతరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఇర్పనాగేశ్వరరావు, మాజిసర్పంచ ఇర్పసునీల్ దొర, మాజిసర్పంచ మంకిడినర్సి హస్వామి, యాశాదపుమల్లయ్య, సీతక్కయువసేన జిల్లా అద్యక్షులు చర్పరవీందర్, మాజి ఎం పి టీ సి బత్తినిరాజు బ్లాక్ కాంగ్రేసు,, మాజిసర్పంచ ముజాఫర్ ,నాయకులు, కార్యకర్తలు తదితరులు కాంగ్రేసులొ పలువురు చేరికలు జరిగాయి ఇతరపార్టీలకు చెందిన నాయకులకు సీతక్క కండువకప్పిచేర్చుకున్నారు. మేడారం ఏరియలో కాంగ్రేసు పార్టి మాజి ఎం పి టీ సి బత్తినిరాజు, సాకారసంఘం చైర్మెన్, సీనియర్ నేత పీరీల వెంకన్న ఆద్వర్యంలో బలోపేతం అవుతుంది.

## తెలంగాణ ఆచార సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి

**-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

చెన్నారావుపేట, జులై 27, ప్రభాతవార్త



దేశంలోనే తెలంగాణ ఆచార సాంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో వేములపల్లి మొగిళి మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు ఆధ్వర్యంలో పోచమ్మగుడి నూతన ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ గుడి ప్రాంగణాన్ని ప్రారంభించి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ముందుగా ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికారు. స్థానికులతో కలిసి ఎమ్మెల్సీ బోనాలతో గుడివద్దకు చేరుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న ఆచార సాంప్రదాయాలను కాపాడుకుంటూ వాటిని మరింత పటిష్టం చేసుకోవాలన్నారు. వచ్చే తరాలకు వీటిని అందిస్తూ గొప్పతనాన్ని వివరించాలన్నారు. కాగా గ్రామంలో ఇలాంటి ఫేడేషన్ సభ్యులు ప్రజల సౌకర్యార్థం ఇలా చేయడం సంతోషమన్నారు. అధ్యక్షులు, సభ్యులు, స్థానికులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## జీ.పి.ఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం కోసం అర్హతా పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జీ. ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు.అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా,పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 27 మంది అభ్యర్థులకు గాను, 26 మంది హాజరయ్యారని, ఒకరు గైర్హాజరు అయినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు 80 మంది అభ్యర్థులకు గాను 71 మంది హాజరయ్యారని,9 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు.లైసెన్స్డ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సెకండ్ సెషన్ లో జరిగే ప్లాటింగ్ పరీక్షకు పరీక్షకు 80 మంది అభ్యర్థులకు గాను 71 మంది హాజరయ్యారని, 9 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించిన అదనపు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఇంటిపక్కనే చెత్తచెదారం ఉంటే


**ప్రతి కాలనీలో పరిస్థితి**

**-చెత్తచెదారంతో నిండిన వీదులు**

**-మురికి నీటితో దుర్వాసన**

**వెదజల్లుతున్న సైడ్ డ్రైనేజిలు**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటిలో చెత్తచెదారం తాండవిస్తుంది. స్వయాన నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటి ప్రక్కనే అనేక రోజుల నుండి చెత్త పెరుకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో ప్రక్కన పట్టణ పోలీస్ స్టేషన్, ఆసుపత్రులు, మరో పక్క జీవిత భీమా సంస్థలు ఉండడంతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో చెత్తను



తొలగించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షానికి నీరు నిలిచి నీటిలో దోమలు విపరీతంగా పెరుగుడంతో ప్రక్కనే ఉన్న ఆసుపత్రిలో ఉన్న రోగులకు వారి రోగం మరింత పెరిగేలా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వయానా ఎమ్మెల్యే ఇంటి పక్కనే ఇలా ఉంటే శివారు కాలనీల్లో పరిస్థితి చెపనక్కర్లేదు. మున్సిపాలిటిలో ప్రతి కాలనీలు, వీదుల్లో కూడా ఇదే రీతిలో చెత్తచెదారం ఉందని దీంతో పట్టణ వాసులు తీవ్ర అనారోగాల పాలు కావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా నడిబొడ్డున తొర్రూరు బస్టాండ్ వద్ద ఉన్న సైడ్ డ్రైనేజిలో కొన్ని రోజులుగా మురికినీటితో నిండి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులును ఎదుర్కొంటున్నా మన్నారు.

**-బ్లీచింగ్ పౌడర్ ఎక్కడ:**

వర్షాకాలం వచ్చి రోడ్లపై నీరు నిలువడంతో దోమల విపరీతంగా పెరిగి దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మున్సిపల్ సంబంధిత అధికారులు ఇప్పటి వరకు కనీసం బ్లీచింగ్ పౌడర్‌ను కూడా వేయడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాల సీజన్‌లో ప్రతి వారానికి ఒకసారి బ్లీచింగ్ పౌడర్ వెయాల్సి ఉండగా బ్లీచింగ్ పౌడర్‌ను కూడా వెయడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి నెల సకాలంలో పన్నులు చెల్లిస్తున్నా మాకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైయ్యారని ఆరోపించారు. పట్టణంలో సైడ్‌డ్రైనేజ్‌లో నీరు నిల్వ ఉండడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయని దీంతో ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారని మండిపడ్డారు. వర్షాలు రావడంతో బావుల్లోకి కొత్తనీరు చేరుతుందని దీనికి తగట్టుగా బావుల్లో బ్లీచింగ్ పౌడర్ వేస్తే ఎంతోకొంత నయం అవుతుందని, రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని పట్టణ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తక్షణమే చెత్తను తొలగించి ప్రజలు అనారోగాల పాలు కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**-మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ వివరణ:**

మహబూబాబాద్ మున్సిపాలిటిలో ఇటీవలే చార్జ్ తీసుకున్నానని ఇప్పటి వరకు నా దృష్టికి రాలేదని వెంటనే పట్టణంలో ఉన్న చెత్తచెదారాన్ని తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.